ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H. 143

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేటు

	విశిండ్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-68	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 – విజయవాడ – 10.

పంపుటి 14
సంచిక 119

విజయవాడ, అక్టోబర్ 31, 1973 బుధవారం

4 పేజీలు
16 పైసలు

122828

మీలోని మణులు

మీ జీవిత విజయాలకు మీలోని ఆకర్షణశక్తి, దివ్యదృష్టి, మెస్మరిజం, హిప్నాటిజంలను, మానసిక శక్తులు అనేపుస్తకం చదివి సాధించండి. వాటి సిద్ధికి అన్నివివరాలతోను, అనేకదేశాల నిపుణుల సాధనరహస్యాలెన్నో అందున్నాయి. రాబోయే చెడు వేళ అదృష్టం ఎలాసూచించబడుతుంది? దృష్టిదోషం, దుష్ట శక్తుల చేతబడులనుంచి తప్పించుకొనే మార్గాలు, యింకా మీకుపయోగింపే అనేక మహత్తర విషయాలున్న యీపుస్తకం పోస్టు ఖర్చులతోసహా రూ. 6-50 మాత్రమే. దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-3. ఆంధ్రకువస్తే వి.పి. పోస్టుద్వారా మీకోపుస్తకంపంపుతాము.

నవంబరు 7 లోపుగా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం

షట్కూత్ర పథకం ఆమోదానికి ఏర్పాటు

వచ్చే శనివారంనాడు కేంద్ర మంత్రి కొత్తరఘురామయ్య హైదరాబాదు రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 30—

షట్కూత్ర పథకాన్ని ఆమోదించడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం నవంబర్ ఏడవ తేదీ లోపుగా జరగవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రాష్ట్రంలో నాలుగు రోజుల పర్యటనకు నవంబర్ మూడవ తేదీన హైదరాబాద్ వెడుతున్నారు.

ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన మెజారిటీ నాయకులు వంతకాలు చేసిన వివరణలతోనూ షట్కూత్ర పథకాన్ని ఆమోదించడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ సమావేశం నవంబర్ ఆయిదవ తేదీన లేదా ఇట్టి పరిస్థితులలో మరి ఏదవ తేదీలో అయినా జరగవచ్చు. ఈ సమావేశం తేదీని రేపు నిర్ణయిస్తారు.

లెజిస్లేచర్ పార్టీ సమావేశం సందర్భంలో నాయకత్వం సమస్య కూడా వస్తావనకు రావచ్చు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నవారిలోను లెజిస్లేచర్ పార్టీ ప్రస్తుత నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావుకే ఎక్కువ మొగ్గు కలదని అనుకుంటున్నారు.

అయితే నాయకత్వంలో మార్పు అవసరమని కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని కొంతమంది గట్టిగా కోరారు. ప్రజలలో ప్రధానంగా ఆంధ్ర ప్రాంతం ప్రజల అభిమానాన్ని చూరగొనాలంటే నాయకత్వంలో మార్పు అవసరమని వాదు వాదిస్తున్నారు.

బలహీనవర్గాల ప్రతినిధికి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి

అఖిల భారత సమాఖ్య కార్యవర్గం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 30 — ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని బలహీనవర్గాల నుంచి ఎన్నుకొనాలని, మంత్రివర్గంలో వారికి సముచిత ప్రాతినిధ్యమివ్వాలని అఖిల భారత అల్పసంఖ్యాకవర్గాల, బలహీనవర్గాల సమాఖ్య కార్యవర్గం నేడు తీర్మాన విజ్ఞప్తి చేసింది.

బలహీనవర్గాలవారికి మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యమివ్వాలని కూడా ఆ కార్యవర్గం కోరింది.

బలహీనవర్గాలను, మైనారిటీలను వరుసగా పెద్ద రాష్ట్రంలో రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి స్వాధీనపరచాలనుకుని చేస్తున్న ప్రయత్నాలను ఈ కార్యవర్గం ఖండించింది.

శ్రీ సయ్యద్ అనర్ హుస్సేన్ అధ్యక్షతన కార్యవర్గం నేడిక్కడ సమావేశమై రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి బలహీనవర్గాల ప్రతినిధి ఎన్నిక చేయడంలో ప్రధానికి తోడ్పడవలసిందిగా అత్యుదయ వాదులైన లెజిస్లేటర్లకు విజ్ఞప్తి చేశారు

పెరుగుతున్న గోదావరి వరద నీటిమట్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 30 — గోదావరి వరద నీటితో హెచ్చుతున్నది. ఈ సీజన్‌లో గోదావరికి వరద రావడం ఇదే మొదటి సారి.

ధవళేశ్వరం అనకట్ట క్రెస్టుగేట్ల వద్ద నేటి ఉదయం ఎనిమిది గంటలకు నీటిమట్టం ఎనిమిది అడుగులు వుంది. గంటకు అడుగు చొప్పున నీటిమట్టం పెరుగుతున్నది. ఉదయం ఎడు గంటలకు ఏడు అడుగులుండగా, ఎనిమిది గంటలకు ఎనిమిది అడుగులుంది.

గోదావరి ఎగువన వున్న కూనవరం, భద్రాచలం ప్రాంతాలకు లాంచీ రవాణాను నిలుపుచేసినట్లు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ జి. ఎస్. రాజేంద్రరావు ఉత్తర్వు చేశారు.

భద్రాచలంలో

భద్రాచలంవద్ద గోదావరినది నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. ఈ నెల 25 వ తేదీన అది 14.4 అడుగులుండగా, నిన్న మధ్యాహ్నానికి 45.3 అడుగులకు చేరుకుంది.

దీనివల్ల ప్రజలు ఇబ్బందులకు చెందుతున్నారు. భద్రాచలంలో మిర్చి, పొగాకు బస్తాలంటి సరుకు నిల్వచేశారు.

వరదనీటిమట్టం ఇంకా పెరగవచ్చని అరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కె. సత్యనారాయణ తెలియజేశారు.

తమిళనాడులో అతి అరుదైన యూనిట్ స్వాధ్యక్షత్వాన్ని వ్యక్తపరచడాన్ని అక్టోబర్ 29 నాడు సేలం ప్రధాన్యం ప్రారంభించారు. ఇందులో పాల్గొన్న ప్రతినిధులు

ప్రసిద్ధ కవి ఇక్బాల్ జీవితం, రచనలపై మొన్న శ్రీనగర్‌లో ఒక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ గుజ్రాల్, కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ కౌల్, గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా, ముఖ్య అతిథి షేక్ అబ్దుల్లాలను పరసగా ఫొటోలో చూడవచ్చు

ఆంధ్ర కాంగ్రెస్ సమితి సమావేశం ఏర్పాటుకు శ్రీ బి. వి. తిరస్కృతి

లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యపై చర్చకు నవంబర్ 3 న నాయకుల ఇష్టాగోష్ఠి సమావేశం

హైదరాబాదు, అక్టోబర్ 30 — ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితికి చెందిన కొందరు ప్రముఖ నాయకుల ఇష్టాగోష్ఠి సమావేశం నవంబర్ ఫూర్తిగా లేదని జరిగిందని. ఈ సమావేశం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యను చర్చించరాదని సమితి ప్రతినిధి ఒకరు వెల్లడించారు చెప్పారు.

ప్రస్తుతం కోయిలకుంట్లలో వున్న సమితి చైర్మన్ శ్రీ బి. వి. నర్సారెడ్డి ఈ సమావేశానికి హాజరుకావలసి తెలుస్తున్నది. ఇక సమితి జనరల్‌బాడీ సమావేశం రేపు కార్యవర్గంగానే లాంఛనంగా సమావేశం అయ్యే సమస్యేలేదని తెలుస్తున్నది. అందే దీనిలక్ష్యం—ఆంధ్ర ప్రాంతంలో ఒకటోన సమితి జనరల్‌బాడీ సమావేశం జరపాలని శ్రీ ఎం. టి. రాజు చేసిన విజ్ఞప్తిని సమితి చైర్మన్ శ్రీ బి. వి. తిరస్కరించినట్టే.

షట్కూత్ర పథకంపై వివరణకోరడానికి నియమించబడిన ఉపసంఘం నివేదికలో శ్రీ రాజు ఒకరు.

సమితి జనరల్‌బాడీ సమావేశం, ప్రస్తుత వాతావరణంలో మంచిది కాదని ప్రముఖ నాయకులు భావిస్తున్నారని తెలిసింది.

శ్రీ ఎం. టి. రాజు ఈ అన్ని సంఘం నుంచి తప్పుకొన్న విషయం, ఆ సంఘం నివేదికలో ఢిల్లీ వెళ్ళకపోవడం అందరికి తెలిసిందే.

ఇది ఇలా వుండగా సమితి ఉపాధ్యక్షులు శ్రీ జనారెడ్డి, ఢిల్లీలో జరిపిన చర్చల గురించి, వివరాలలో అంగీకరించిన విషయాల గురించి చైర్మన్ శ్రీ బి. వి. నర్సారెడ్డికి వివరిస్తారని కోయిలకుంట్ల నుంచి నేడక్కడకు తిరిగి వచ్చారు.

కోయిలకుంట్లనుంచి తిరిగిరాగానే శ్రీ జనారెడ్డి తమ సహచరులు కొందరితో రహస్య సంభాషణలు జరిపారు.

వీరిలో శ్రీ కృష్ణమూర్తినాయుడు, శ్రీ ఉల్లా సుబ్బారాయుడు కూడా వున్నారు.

తరువాత ఎన్నికా విలేకరులకు కలుసుకొనగా సమితి నాయకుల ఇష్టాగోష్ఠి సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుందని ధృవపరిచారు.

సమితి ఇష్టాగోష్ఠి సమావేశం జరుగుతుందా అని ప్రశ్నించగా అయన మౌనంగా సమాధానమివ్వలేదు. అయితే అక్టోబర్ ఒకటవ తేదీ షట్కూత్ర పథకాన్ని ఆమోదించిన తరువాత సమితి రిట్టు కాలెన్సు భావాన్ని అయన తిరిగిందారు. పథకాన్ని ఆమోదించడం వల్ల ఏర్పడిన వాతావరణం చెడిపోయిందని అయన అన్నారు.

నాయకత్వం సమస్యపై అసంతృప్తి గురించి ప్రస్తావించగా, శ్రీ పి. వి. నరసింహారావును పార్టీ నాయకత్వంనుంచి రాజీనామా చేయవలసిందిగా కోరాలని గత మే నెల అయిదవ తేదీన సమితి ఆమోదించిన తీర్మానమే మందిదని శ్రీ జనారెడ్డి అన్నారు.

శ్రీ నరసింహారావు అధ్యక్షత వహించే పార్టీ సమావేశానికి హాజరు కావా అన్న ప్రశ్నకు అయన జవాబిస్తూ, అది "ఆయన ఇతర పరిస్థితులపై" ఆధారపడి వుంటుందని అన్నారు.

అయితే ఇంతవరకు ఆ ప్రశ్న రాలేదని వచ్చినపుడు పరిశీలించగలమని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

పార్టీ నాయకత్వం బాధ్యతను ప్రధానికి విడిచిపెట్టినట్లా అని ప్రశ్నించగా, ఆ విషయం ఇంకా చర్చించలేదని శ్రీ జనారెడ్డి తెలిపారు. "నిజానికి మా చేతిలో ఏమీ లేదు. సమస్యపై నివేదిక పంపడమే మా పని. నిర్ణయం కేంద్ర నాయకులే మాకు అందిస్తారు. దానిని మేం ఆమోదించవలసి వుంటుంది" అని అయన ఉద్ఘాటించారు.

మరో ప్రశ్నకు శ్రీ జనారెడ్డి జవాబిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడికి తామిచ్చిన రాజీనామా లేఖలను ఉపసంహరించుకొనవలసిన అవసరం లేదన్నారు.

దీనికి కారణం మే అయిదవ తేదీ సమితి సమావేశంలో తాము కాంగ్రెసు వాదులుగానే కొనసాగాలనుకుని తెలిపామని శ్రీ జనారెడ్డి అన్నారు.

హైదరాబాదులో పట్టణ నిర్మాణం

జీవిత బీమా సంస్థ పథకం

బొంబాయి అక్టోబర్ 30— జీవిత బీమా సంస్థ ఉత్తర బొంబాయిలో నిర్మించిన వసతిగృహం బెంగుళూరు, హైదరాబాదుల వద్ద పట్టణాలు నిర్మిస్తుందని చెయిర్మన్ శ్రీ కె. ఆర్. పురి విలేకరులతో చెప్పారు.

బెంగుళూరులో నిర్మించే పట్టణంలో మూడు వేల నివాసగృహాలు వుంటాయి.

ఇతర ప్రధాన నగరాలలో కూడా ఇట్టి పట్టణాల నిర్మాణానికి జీవితబీమా సంస్థ సంకల్పించిందని శ్రీ పురి చెప్పారు.

రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం పునర్వ్యవస్థీకరణ

ఆర్. డి. ఓల సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 30 — మైదుకూరు, పంగాలూరు, బెంగళూరు నిర్మాణాలు రాష్ట్రంలో మారిగా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర పరిపాలనా విభాగాన్ని పునర్వ్యవస్థీకరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

నిన్న ఇక్కడ జరిగిన ఆర్. డి. ఓ.ల వార్షిక సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. నరసారెడ్డి సమర్పించిన స్మారకపత్రంలో ఈ విషయం పేర్కొనబడింది.

రెవిన్యూ డివిజనల్ అధికారులకు ప్రమోషన్ అవకాశాలు కొలదిగా వున్నందున బి. ఎ. ఎస్. గా గుర్తింపు పొందేందుకు డిప్యూటీ కలెక్టర్ల కోటాను 25 శాతం నుంచి 40 శాతానికి పెంచాలని శ్రీ రెడ్డి ఆ స్మారక పత్రంలో విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర సివిల్ సర్వీసులో ప్రాధాన్యతను పరిపాలనా సంస్కరణల సంఘం అంగీకరించిన అంశాన్ని అయన మన్నించగలరని తెల్పారు.

కాస్మాస్-604 ప్రయోగం

మాస్కో, అక్టోబర్ 30— భూమి చుట్టు తిరిగే కృత్రిమ ఉపగ్రహాన్ని సోవియెట్ యూనియన్ నిన్న రోదసిలోకి ప్రయోగించిందని టాస్ వార్తాసంస్థ వెల్లడించింది.

ఈ ఉపగ్రహం పేరు కాస్మాస్-604

ఈజిప్టు ప్రత్యేక దూతతో హెన్రీ కిసింజర్ చర్చలు

సంతృప్తికరంగా ప్రారంభమైనట్టు ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 30— అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్, ఈజిప్టు ప్రత్యేక దూత ఇస్మాయిల్ హామీ గత సాయంత్రం వైట్‌హౌస్ వద్ద పరిస్థితిపై చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన 18 గంటలలోగానే నేడు రెండవ పారి సంప్రతింపులు ప్రారంభించబోతున్నారు.

నేడు వైట్‌హౌస్ యుద్ధ విరమణ అమలుగురించి. అరబ్-ఇజ్రాయెల్ చర్చలు ప్రారంభించడం గురించి సంప్రతింపులు జరుపుతున్నారు.

మామూలు కార్యక్రమం ప్రకారం ఈ నాయకులు ఇరువురు మొదటి సమావేశం నేడు జరపవలసింది. అయితే, నిన్న మధ్యాహ్నం ఇక్కడకు చేరగానే ఈజిప్టు మంత్రి సమావేశం జరగాలనిచేసిన విజ్ఞప్తి మేరకు నిన్న సాయంత్రం మొదటిపారి చర్చలు జరిపారు.

నిన్న సాయంత్రం విదేశాంగ శాఖ కార్యాలయంవద్ద 90 నిమిషాలపేపు చర్చలు జరిపారు. ప్రెసిడెంట్ అన్వర్ సాదాత్ పంపిన సందేశం గురించి చర్చించారు.

నేడు తొలగిన అనుకున్న సమయానికి

(మిగతా 2 వ పేజీలో)

బ్యాంకర్ల దృక్పథంలో మార్పు

జాతీయకరణల లక్ష్యాల సాధనకు శ్రీ చవాన్ సూచన

మంగుళూరు, అక్టోబర్ 30— బ్యాంకు జాతీయం చేయడంలో పెట్టుకొన్న సామాజిక లక్ష్యాలను సాధించడానికి గాను బ్యాంకర్లు తమ దృక్పథాన్ని మార్చుకొనాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సూచించారు.

అయన నేడిక్కడ బ్యాంకర్స్ క్లబ్‌లో సత్యనామ ఉద్దేశించి మాట్లాడుతూ, బ్యాంకింగ్ అంటే కేవలం డబ్బు అప్పుఇవ్వడం కాదని, ఇంతవరకు వెనుకబడివున్న పన్నకాలు రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యోగ నిమిత్తాలంతులకు సరళతి సౌకర్యాలు కల్పించడమేనని అన్నారు.

కేరళ ప్రభుత్వం తాను నిర్వహిస్తున్న బాటరీలుంది ఇంతవరకు 5.37 కోట్ల రూపాయల మేరకు లాభాన్ని సంపాదించిందని తెలిపేందుకు వార్త.

హిందూ మహాసముద్రంలో అమెరికన్ యుద్ధ నౌకలు

విమానవాహక నౌకతో సహా అయిదు డిస్ట్రాయర్లు, ఆయిల్ టాంకర్ల తరలింపు

వాషింగ్టన్, అక్టోబరు 30—

అమెరికా తన విమాన వాహక యుద్ధనౌక "హాన్‌కాక్"ను, దానికి అండగా మరి ఆరు నౌకలను హిందూ మహాసముద్రం లోకి పంపినట్టు అమెరికన్ సైనిక కార్యాలయం (పెంటగాన్) నిన్న ప్రకటించింది. అయితే ఈ చర్యకూ, మధ్యధరా సముద్రంలో పెద్ద ఎత్తున రష్యన్ నౌకల కేంద్రీకరణకు సంబంధం వున్నదన్న వార్తను ఖండించింది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య 1971లో చెలరేగిన యుద్ధం తరువాత అమెరికా తన విమానవాహక యుద్ధ నౌకను హిందూ మహాసముద్రానికి తరలించడం తిరిగి ఇది ప్రథమం.

అంతర్జాతీయ జలాలుగా తాము భావిస్తున్న మలక్కా జల సంధిలో ప్రవేశించడానికి అమెరికాకున్న హక్కును నిరూపించడమే ఈ చర్య ఉద్దేశమని అమెరికన్ అధికారులు ప్రధానంగా చెబుతున్నారు. అలాగే వచ్చిమానియాలో ఉద్రిక్త పరిస్థితి వున్నప్పుడు కూడా హిందూ మహాసముద్రంలో తమ నౌకలు తిరిగే హక్కు తమకు కలదని నిరూపించడం "హాన్‌కాక్" లక్ష్యం.

మధ్యధరా సముద్రంలో రష్యన్ నౌకల కదలికకు "హాన్‌కాక్" కదలికకు ఎటి సంబంధం లేదని రక్షణ శాఖ ప్రతినిధి ప్రకటించారు.

వచ్చిమానియా యుద్ధం ప్రారంభమైనలగాయతు సోవియెట్ యూనియన్ మధ్యధరా ప్రాంతంలో 90 నౌకలను కేంద్రీకరించింది.

మధ్యధరా సముద్రంలో సోవియెట్ నౌకా బలం కేంద్రీకరణవల్ల అక్కడి అమెరికన్ నౌకలకు రక్షణ ఎక్కువగా వుండగలదను, అదు నౌకలకు అమెరికన్ విమానవాహక నౌకదాన్ని హిందూమహాసముద్రంలోకి తరలించింది.

హిందూ మహాసముద్రానికి మధ్యధరా సముద్రానికి ప్రత్యక్ష సంబంధం లేదు. కాబట్టి హిందూమహాసముద్రంలో అమెరికన్ విమాన వాహక యుద్ధ నౌకలను విలువం ద్వారా మధ్యధరా ప్రాంతంలో రష్యన్ నౌకాబలాన్ని నిర్వీర్యపరచవచ్చునో అనూహ్యంగా వుంది.

"రష్యన్ నౌకల సంఖ్య పెరుగుదలను మేము అన్ని రకాలా గమనిస్తున్నాం" అని పెంటగాన్ అన్నారు.

ఈ 825 మందిలో 95 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం విడుదల చేసింది. 730 మంది పౌరులు వున్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య 1971లో చెలరేగిన యుద్ధం తరువాత అమెరికా తన విమానవాహక యుద్ధ నౌకను హిందూ మహాసముద్రానికి తరలించడం తిరిగి ఇది ప్రథమం.

అంతర్జాతీయ జలాలుగా తాము భావిస్తున్న మలక్కా జల సంధిలో ప్రవేశించడానికి అమెరికాకున్న హక్కును నిరూపించడమే ఈ చర్య ఉద్దేశమని అమెరికన్ అధికారులు ప్రధానంగా చెబుతున్నారు. అలాగే వచ్చిమానియాలో ఉద్రిక్త పరిస్థితి వున్నప్పుడు కూడా హిందూ మహాసముద్రంలో తమ నౌకలు తిరిగే హక్కు తమకు కలదని నిరూపించడం "హాన్‌కాక్" లక్ష్యం.

మధ్యధరా సముద్రంలో రష్యన్ నౌకల కదలికకు "హాన్‌కాక్" కదలికకు ఎటి సంబంధం లేదని రక్షణ శాఖ ప్రతినిధి ప్రకటించారు.

వచ్చిమానియా యుద్ధం ప్రారంభమైనలగాయతు సోవియెట్ యూనియన్ మధ్యధరా ప్రాంతంలో 90 నౌకలను కేంద్రీకరించింది.

మధ్యధరా సముద్రంలో సోవియెట్ నౌకా బలం కేంద్రీకరణవల్ల అక్కడి అమెరికన్ నౌకలకు రక్షణ ఎక్కువగా వుండగలదను, అదు నౌకలకు అమెరికన్ విమానవాహక నౌకదాన్ని హిందూమహాసముద్రంలోకి తరలించింది.

హిందూ మహాసముద్రానికి మధ్యధరా సముద్రానికి ప్రత్యక్ష సంబంధం లేదు. కాబట్టి హిందూమహాసముద్రంలో అమెరికన్ విమాన వాహక యుద్ధ నౌకలను విలువం ద్వారా మధ్యధరా ప్రాంతంలో రష్యన్ నౌకాబలాన్ని నిర్వీర్యపరచవచ్చునో అనూహ్యంగా వుంది.

"రష్యన్ నౌకల సంఖ్య పెరుగుదలను మేము అన్ని రకాలా గమనిస్తున్నాం" అని పెంటగాన్ అన్నారు.

ఈ 825 మందిలో 95 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం విడుదల చేసింది. 730 మంది పౌరులు వున్నారు.

మరి 825 మంది పాకిస్తాన్ నిర్బంధితుల తరలింపు

అమృతసర్, అక్టోబరు 30— వాఘా గడ్డి కేంద్రం వద్ద నేడు మరి 825 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను పౌరనిర్బంధితులను స్వదేశానికి తరలించారు. ఈ తరలింపు 25 నిమిషాలు పట్టింది.

ఈ 825 మందిలో 95 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు. 730 మంది పౌరులు వున్నారు.

బస్సు నదిలో బోల్తాపడి 30 మంది దుర్మరణం

నాగపూర్ సమీపంలో దుస్సంఘటన

నాగపూర్, అక్టోబర్ 30— దాదాపు జిల్లాలో కొత్తగా సమీపంలో వంతెన దాటుతూవుండగా వరదలలోవున్న పుల్లా నదిలో ప్రయివేటు బస్సు నిన్న పడిపోవడంవల్ల ఆ బస్సులో ప్రయాణంచేస్తున్న 30 మంది ప్రయాణీకులు చనిపోయారు. చనిపోయినవారిలో ఎక్కువమంది దీపావళి పండగకు వెళ్లడం గడిపి తిరిగి వస్తున్నారు.

గాయపడిన అదుగురు వ్యక్తులను దాదాపు లోని ఆస్పత్రిలో చేర్చినట్టు, మరి అయిదు గురికి ప్రథమచికిత్స చేసి పంపించినట్టు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పి. వి. రాజగోపాలన్ తెలియజేశారు.

పాండుర్నా గ్రామం నుంచి వారు ప్రయాణం చేస్తున్నట్టు అయన చెప్పారు.

మునిగిపోయిన బస్సునుంచి 30 మంది భౌతికకాయాలను గత రాత్రి బయటకు తీశారు. వారిలో 28 మందిని గుర్తించి వారి బంధువులకు అప్పగించినట్టు పోలీస్ సూపరింటెండెంట్ తెలియజేశారు.

నాగపూర్‌కు 175 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది.

చనిపోయినవారిలో నలుగురు స్త్రీలు, ఒకమ్మాయి పిల్లలు వున్నారు.

1973 లో... కనీ వినీ ఎరుగని సంబలనం సృష్టించిన.... ఏకైక రంగుల స్వప్నం.... మీరు ఎన్నిసార్లు చూశారు?



కృష్ణ చిత్రం
శ్రీ
దేవుడు చేసిన మనుషులు
నిర్మాత జి. హనుమంతరావు
దర్శకత్వం వి. రామచంద్రరావు B.A.(Hons)
సంగీతం జి. ఆదిశేషగిరిరావు B.Sc.
అన్నపూర్ణ రామారావు



1973 అక్టోబర్ 31 బుధవారం	1973 నవంబర్ 1 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ పంచమీ: మ॥ 2.50 మూల: మ॥ 1.47 వర్జ్యం: ఉ॥ 11.55 రా॥ 12 20	శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ షష్ఠీ: పా॥ 4.57 పూర్వాషాఢ పా॥4.18 వర్జ్యం: రా॥ 1.08 నుంచి 2.54 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఢిల్లీ ఒప్పందం అమలు తీరు

శ్రీ స్వర్ణసింగ్ మొన్న న్యూఢిల్లీలో చెప్పినట్టు ఢిల్లీ ఒప్పందం మందకొడిగా అమలుజరగడానికి కారణం కేవలం సాంకేతికమైన చిక్కులే అయితే, వాటిని తొలగించుకొనడం అంత కష్టంకాదు. కాని, పాకిస్తాన్ వైఖరినిబట్టి చూడగా అంతకంటె ముఖ్యమైన కారణాలే వున్నవా అని అనుమానించక తప్పదు.

ఢిల్లీ ఒప్పందాన్ని అనుసరించి ఇండియాలోని పాక్ యుద్ధ ఖయిదీలను, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలోని బెంగాలీ, నాన్-బెంగాలీ పౌరులను వారి స్వదేశాలకు తరలించవలసి వున్నది. అయితే, దురదృష్టవశాత్తు, మొదటి నుంచి పాకిస్తాన్ దృష్టి తన ఖయిదీలను తిరిగి రప్పించుకొనడంపట్లనే తప్ప, మిగిలిన రెండు వర్గాలవారి తరలింపుపట్ల లేదు. ముఖ్యంగా, బంగ్లాదేశ్‌లోని నాన్-బెంగాలీ ముస్లిములను స్వీకరించడానికి అది స్వచ్ఛందంగా ఎన్నడు ముందుకు రాలేదు.

అయినా, యుద్ధ ఖయిదీల విడుదలకు దీనిని షరతుగా చేయడంతో పాకిస్తాన్ బంగ్లాలోని నాన్-బెంగాలీ ముస్లిములను స్వీకరించడానికి సిద్ధపడక తప్పలేదు. అయితే, ఈ వర్గానికి చెందినవారు బంగ్లా ప్రభుత్వం అంచనా ప్రకారం 260 వేల మంది వున్నారు. వీరందరిని తాను స్వీకరించబోనని పాకిస్తాన్ పేచీ పెట్టింది. చివరకు, "గణనీయమైన సంఖ్య"లో నాన్-బెంగాలీల తరలింపుకు అది సమ్మతించింది. ఈ మేరకు ఒప్పందం జరిగింది. కాని, లోపాయికారీగా మొదటిదశలో సుమారు 60 వేల మందిని తన దేశానికి తరలించడానికి అది వాగ్దానం చేసింది.

ఇప్పుడు ఈ కొద్ది మంది తరలింపు విషయంలో కూడా పాకిస్తాన్ పేచీలు పెడుతున్నట్టు భావించవలసివస్తున్నది. ఎందుకంటే, ఢిల్లీ ఒప్పందాన్ని అనుసరించి, మూడువర్గాల వారి తరలింపు క్రిందటి నెల 19 వ తేదీనే ప్రారంభమైంది. ఇండియాలోని పాక్ యుద్ధ ఖయిదీలను, పాకిస్తాన్‌లోని బెంగాలీ పౌరులను తరలించే కార్యక్రమం చురుకుగా జరుగుతున్నది. ఇప్పటికి పాకిస్తాన్‌నుంచి సుమారు 23 వేల మంది బెంగాలీలను తరలించడం జరగగా, ఈ నెల ఆఖరుకు 16 వేల మంది పాక్ యుద్ధ ఖయిదీల తరలింపు పూర్తి కానున్నది. కాగా, బంగ్లాదేశ్‌నుంచి పాకిస్తాన్‌కు సుమారు ఏ తొమ్మిది వేల మందికో మాత్రమే తీసుకు వెళ్ళడం జరిగింది. ఈ వర్గం వారి తరలింపు ఇంత స్వల్పంగా జరగడాన్నిబట్టి పాకిస్తాన్ అంతర్యాన్ని సందేహించవలసి వస్తున్నది.

శ్రీ స్వర్ణసింగ్ పేర్కొన్నట్టు ఇందుకు సాంకేతికమైన అవరోధాలు ఏమి వున్నవో తెలియడంలేదు. పాకిస్తాన్‌నుంచి బంగ్లాదేశ్ నుంచి పాకిపౌరుల తరలింపుకు లేని అవరోధాలు బంగ్లాదేశ్ నుంచి పాకిపౌరుల తరలింపుకు ఎందుకు వుండాలి? పాకిస్తాన్ నాయకులు వివిధ సమయాలలో చేసిన ప్రకటనలను బట్టి, నాన్-బెంగాలీలలో తమకు ఉపయోగపడే కొద్ది మందిని మాత్రమే తీసుకొనాలని, మిగిలిన వారిని తిరస్కరించాలని పాకిస్తాన్ ఉద్దేశపడి వుండవచ్చునని అనుమానించవలసి వస్తున్నది. ఇదే నిజమైతే, ఈ ప్రయత్నాన్ని ఇండియా, బంగ్లాదేశ్‌లు ప్రతిఘటించాలి. పాక్ యుద్ధ ఖయిదీల తరలింపును కూడా ఇదే విధంగా ముంచుకొడిగా జరపడం ఇందుకొక మార్గం కావచ్చు.

ఏమైనా, మూడువర్గాలవారి తరలింపు తర్వాత ఉపఖండంలో శాశ్వత శాంతి స్థాపనను గైకొనవలసిన చర్యలెన్నో వున్నాయి. ఈ విషయమై పాకిస్తాన్ ఏమంత ఉత్సాహాన్ని ప్రదర్శించకపోవడం శోచనీయం

రాష్ట్రంలో త్వరలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్ల సంఘం సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 29—రాష్ట్రంలో త్వరలో ప్రజాప్రభుత్వం నెలకొనగలదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బండూభాయ్ దేశాయి నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్ల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర పరిపాలన ఎంత మంచిదైనా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రభుత్వానికి అది సాటిరాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఎంత త్వరగా ఏర్పడితే అంత మంచిదని శ్రీ దేశాయి పేర్కొన్నారు.

సమాజంలో హరిజనులు, ఇతర బలహీన వర్గాలు కష్టాలకు గురైయినప్పుడు వారిని కాపాడడానికి డిప్యూటీ కలెక్టర్లు తమ కార్యకర్తలుగా కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

ప్రజలతో పన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలని, వారి సమస్యలను సామరస్యతతో అర్థం చేసుకొని, వాటికి పరిష్కారం కనుగొనాలని శ్రీ దేశాయి చెప్పారు.

రాష్ట్రంలో ఇటీవల ఆందోళన సందర్భంలో డిప్యూటీ కలెక్టర్లు నిర్వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు. వారు బెదిరింపులకు, కవ్వింపు వర్యలకు లోనకుండా ధైర్య సాహసాలతో, దృఢ నిశ్చయంతో పనిచేశారని శ్రీ దేశాయి అన్నారు.

అందువల్లనే డిప్యూటీ కలెక్టర్లనిది ప్రత్యేకమైన విశ్వాసం కలదని ఆయన చెప్పారు.

సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు ప్రసంగిస్తూ రెవిన్యూ డివిజనల్ అధికారుల బాధ్యతలు పెరిగాయని అన్నారు.

పారాల పరిష్కారులు సు. దుర్గీకం, పరిపాలనల వాటిలో అత్యవసర పరిస్థితులలో ప్రజలకు సహాయం సహకారం చేయడానికి ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపై ఆధారపడుతుందని, కలెక్టరు డివిజన్‌లలో తమ డిప్యూటీలపై ఆధార పడతారని శ్రీ వి. కె. రావు చెప్పారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై పెద్ద మొత్తంలో ఖర్చుజరుగుతున్నదని, వాటిని సద్వినియోగం చేయడానికి డిప్యూటీ కలెక్టర్లు కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

తొలుత అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. నరసారెడ్డి స్వాగతం చెప్పారు.

ఖమ్మం పరిషత్ ఛైర్మన్‌కు హైకోర్టు ఆదేశం

ఇద్దరు ఉద్యోగుల ప్రమోషన్ల దరఖాస్తు పరిశీలించాలని

("ఆంధ్రజ్యోతి" హైకోర్టు విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 29—ప్రభుత్వం 1960 మే ఆరవ తేదీన జారీచేసిన ఉత్తర్వును లక్ష్యపెట్టవలసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఓబుల్ రెడ్డి ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఆదేశించారు.

జిల్లా పరిషత్‌లో గిరిజన పంచాయతీ సమితిలో గిరిజన సేవకుడు పోస్టుకు తమను ప్రమోట్ చేయవలసిందిగా కోరుతూ పెట్టుకొన్న దరఖాస్తులు న్యాయం చేకూర్చవలసిందని, ఇద్దరి దరఖాస్తులు పరిశీలించవలసిందని కూడా ఆదేశించారు.

ప్రభుత్వం ఉత్తర్వు పంచాయతీ రాజ్ సంస్థలలోని ఉన్నతోద్యోగాల ప్రమోషన్లకు కప్పత్తిని విధించింది.

అప్పర్ డివిజన్ గుమాస్తాలుగా పని చేస్తున్న పి. ఎ. భూపతిరావు, శ్రీ రహమతుల్లా రిట్ వేశారు. ప్రమోషన్లలో తమ పట్ల ఎక్కువగా దోరణిలో వ్యవహరించారని పిటిషనర్లు పేర్కొన్నారు.

కొత్త జీతాల స్కేల్స్ తయారీలో ఆలస్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 29— మూడవ వేతన సంఘం సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కొత్త జీతాల స్కేల్స్‌ను తయారుచేయడంలో జరుగుతున్న ఆలస్యపు ప్రభావం, వేతనాల పెరుగుదల ప్రయోజనం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు నవంబర్, డిసెంబర్ మాసాల జీతాలలో సిద్ధించేట్టు కనిపించడంలేదు.

రెండవ, మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగుల జీతాలకు సంబంధించి ప్రభుత్వ నిర్ణయాలు గురించి మంత్రిత్వశాఖలకు, విభాగాలకు తెలియచేయడం జరిగింది. ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు తెలియచేశాయి. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ప్రస్తుతం మంత్రిత్వ శాఖల కొత్త జీతాల స్కేల్స్ తయారుచేస్తున్నాయి. దీనికి కొంతకాలం పట్టవచ్చు.

ప్రకాశం జిల్లా గ్రామంలో పిడుగుపడి ముగ్గురి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 30— ప్రకాశం జిల్లా దేవలగుంట యానాదిపాలెం లోని ఒక పాకపై ఈనెల 18 న పిడుగు పడిన ఫలితంగా ముగ్గురు మృతి చెందినట్లు నేడు ఇక్కడికి అందిన అధికారి వార్త వల్ల తెలుస్తున్నది.

మరొక వ్యక్తి గాయపడినట్టు దాకలా తెలపబడినది.

శ్రీ వి. కె. రావు వద్దకు వ్యాపారుల రాయబారం

నవంబరు 2వ తేదీకి మార్పు

హైదరాబాదు, అక్టోబరు 29— ఆహార ధాన్యాల పరోధకులు అమలు గురించి చర్చించేందుకు గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావుతో వ్యాపారుల ప్రతినిధివర్గం అక్టోబరు 31న కాక నవంబరు రెండవ తేదీన సమావేశం కాగలదని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలి కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆహారధాన్యాల ఉత్పత్తిలో మిగులును సాధించినందుకు తమిళనాడు ప్రభుత్వాన్ని గవర్నర్ శ్రీ కె. కె. షా అభినందించినట్టు తంజావూరు వార్త.

"యు. పి. మంత్రివర్గం నిర్మాణంలో చిక్కులులేవు"

శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రకటన

లక్నో, అక్టోబరు 29— ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పాటులో ఏ. జోక్యం జరిగినదని తాను భావించడం లేదని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కమలాపతిత్రిపాఠి నేడిక్కడ చెప్పారు.

మంత్రివర్గం ఏర్పాటులో సంక్లిష్టత తలెత్తినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన దృష్టికి తీసుకొనిరాగా "అవి పూర్తిగా అసత్యాలు అని శ్రీ త్రిపాఠి పర్కొన్నారు.

"ఆయన స్వేచ్ఛగా అస్వస్థతతోవున్నారు. మంత్రివర్గం ఏర్పాటుకు సంబంధించి పెక్కు సమస్యలపై చర్చలు జరిగాయి. ఇ కొన్ని సమస్యలను పరిష్కరించవలసివున్నదని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఢిల్లీనుంచి రాష్ట్రానికి వస్తుండడం వల్ల ఈ విషయాలు ఎటి చర్చలు జరగలేదని ఆయన తెలియజేశారు.

నేడే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30— రేపు తమ తమ కార్యాలయాల ముందు 12 గంటల పాటు నిరాయుధ ప్రదర్శన జరపవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగులను ఆ ఉద్యోగుల సమాఖ్య నేడు విజ్ఞప్తి చేసింది.

ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. వ్యాస్ ఒక ప్రకటనలోఈ ఆవసరం ప్రాతిపదికపై కనీసవేతనం కల్గియుండాలని, వేతనాల సవరణను 1970 మార్చి ఒకటవ తేదీనుంచి అమలు జరపాలని తాముచేసిన కోర్కెలను తిరస్కరించినందుకు విరసరగా తాము ఈ ప్రదర్శనలు జరుపనున్నట్టు వివరించారు.

మోటార్ హోమ్ పట్టి ఒక ఆర్మీ రైఫిల్ మరణం, మేజరుడు మృత్యు వాక్కులహాన్ చైనాగా రైఫిల్‌మన్ తుపాకితో కాల్చివేసినట్టు డార్జిలింగ్ వార్త.

వ్యవసాయ కార్మికులలో రాజకీయ చైతన్యం

గన్నవరం సభలో శ్రీ హరేకృష్ణకోనార్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెదఅవుటపల్లి, అక్టోబరు 29— కృష్ణా జిల్లా గన్నవరంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభల సందర్భంగా నేడు పట్టణ కేంద్రంలోగల అమరావతుల సూర్యనారాయణ అఖిల భారత కిసాన్ సభ కార్యదర్శి పశ్చిమ బెంగాల్ మాజీ రెవిన్యూమంత్రి శ్రీ హరేకృష్ణ కోనార్ పార్టీ జండా ఎగురవేశారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వర థియేటర్‌లో ప్రతినిధుల సభ జరిగింది. శ్రీ గుంటూరు దానయ్య అధ్యక్షత వహించారు.

దొంగ బిల్లులను అయుటకు లాగడంలో వ్యవసాయ కార్మికులు అసలైన కృషి చేశారని, వ్యవసాయ కార్మికులకు రాజకీయ చైతన్యాన్ని పెంపొందించాలని, కనీజీవులను బహుజనరచి ఉద్యమాలు తీసుకురావాల్సిన ఆవశ్యకత కలదని శ్రీ కోనార్ ఉద్బోధించారు.

ప్రజలకు పని ఇప్పించి మానవతనిని ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించిందని, భూసంస్కరణలు పక్షపాతంగా అమలు జరగాలంటే ప్రజల ప్రత్యక్ష కార్యాచరణ ఒక్కటే పరిష్కార మార్గమని ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ అట్టూరి శ్రీమన్నారాయణ తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు.

1972 సెప్టెంబరు 10 న జరిగిన ఆకలి యాత్రలో 12 జిల్లాలలో, 49 కేంద్రాలలో 111 గ్రామాలకు చెందిన 47,220 మంది పాల్గొన్నారని, ఏకిటేంగ్‌లో మొత్తం 24200 మంది పాల్గొన్నారని, 1892 మంది పురుషులు, 664 మంది స్త్రీలు అరెస్టయారని, 73 700 మంది ప్రదర్శనలో పాల్గొన్నారని, 1973లో జరిగిన ఆహారాందోళన కార్యక్రమంలో గిన్నెవరం డివిజన్ అధ్యక్షులు విలేకరులకు తెలిపినదని, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ లావు బాలాంగాధరరావు తమ నివేదికలో వివరించారు.

శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, శంకరయ్య (తమిళనాడు), పి. సత్యనారాయణ, సంగూరి ప్రసాదరావు, పుచ్చగుంట సుబ్బారావు, మాచికొండ సుబ్బారావు, మాచికొండ వెంకటేశ్వరరావు, శ్రీమతి మాచికొండ మార్గావతి ప్రభృతులు హాజరైనారు.

వివిధ జిల్లాల నుంచి సుమారు 600 మంది ప్రతినిధులు వచ్చారు.

వైజ్ఞానిక సంస్థల నిర్వహణలో సంస్కరణలు

ప్రధాని శ్రీమతి ఇందిర సూచన

అహమ్మదాబాద్, అక్టోబరు 30— శాస్త్రజ్ఞులు శక్తి సామర్థ్యాలను మించిన దాటకోగల సాంకేతిక, వైజ్ఞానిక సంస్థల నిర్వహణలో గణనీయమైన మార్పు ఆవశ్యకమని ప్రధాని ఇందిర నేడు సూచించారు.

ఆమె ఇక్కడ భౌతికశాస్త్ర పరిశోధనాగారాన్ని ప్రారంభిస్తూ వైజ్ఞానిక శాస్త్రాలకు సంబంధించిన కాలం, ఎదగాలి ఇది పరిశోధనల్ని మార్పులు చేసినట్టు అగ్రస్థానాలు నిర్వహణాధికారులుగా ఇంకెవరో వైంటిస్టులను నియమించుకున్నట్టు వివరించారు.

ఇంతచేసినా చేయవలసింది ఇంకా చాలా వున్నదని ముఖ్యంగా వాతావరణ శాస్త్రం లాంటి కళాశాలలో తీసికొని రావలసిన మార్పులు చాలా వున్నవని ప్రధాని పేర్కొన్నారు.

తొలుత విక్రమ్ సారాభాయ్ కమ్యూనిటీ సైన్స్ సెంటర్‌కు ప్రారంభోత్సవంచేస్తూ ప్రకృతి వైపరీత్యాలను అదుపులో కి తేవడానికి వైజ్ఞానికులు శోధనలు చేయగల సమస్యల్ని కృషి చేయవలసిందని ప్రధాని పేర్కొన్నారు.

వైజ్ఞానిక దృక్పథమంటే హేతుబద్ధమైన స్వతంత్ర భావాలు, మౌలికమైన పరిశోధన అని, అటి అలా తన పరిశోధనా వారికి సహాయకారి కావాలని అన్నారు.

సమాజంపట్ల ముఖంగా అభివృద్ధిచెందని విదే సమాజంలో ఏ ఒక్క భాగం వికాసం పొందజాలదని వివరించారు.

దేశంలో మొట్టమొదటిసారిగా సమగ్ర జాతీయ విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్ర, సాంకేతిక శాస్త్ర ఎదకాన్ని చేపట్టిందని ప్రధాని శ్రీమతిగాంధి చెప్పారు. అయితద వణాళికలో ఎదకాన్ని అమలు జరుపుతారని ఆమె అన్నారు.

అయితద ప్రణాళిక తయారు చేయడంలో విజ్ఞానశాస్త్రం అభివృద్ధికి ప్రాముఖ్యతనిచ్చారని ఆమె వివరించారు. శాస్త్రీయ సాంకేతిక శాస్త్ర అభివృద్ధికి తగినంత అవకాశం కల్పించాలని ఆమె చెప్పారు.

జిల్లా మున్సిఫ్ నియామకం తీరు

హైకోర్టుచే విచారణకు రిట్ స్వీకారం

("ఆంధ్రజ్యోతి" హైకోర్టు విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 30— కాళహస్తికి చెందిన అడ్వొకేట్ శ్రీ ఎస్. ఎమ్. కె. వెంకటేశ్వర్లు ఉరుక్కల్ వేసిన రిట్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. శ్రీరాములు విచారణకు స్వీకరించారు.

రిట్ విచారణ ముగిసి తీర్పు ఇచ్చేలోగా పిటిషనర్ కోరం జిల్లా మున్సిఫ్ పోస్టును కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

పిటిషనర్ కాళహస్తిలో ప్రాక్టీసుచేస్తున్నారాయడు. ఇతర ఎదేళ్లలో సమర్పించిన రిట్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. శ్రీరాములు విచారణకు స్వీకరించారు.

రిట్ విచారణ ముగిసి తీర్పు ఇచ్చేలోగా పిటిషనర్ కోరం జిల్లా మున్సిఫ్ పోస్టును కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

పిటిషనర్ కాళహస్తిలో ప్రాక్టీసుచేస్తున్నారాయడు. ఇతర ఎదేళ్లలో సమర్పించిన ఇంటర్వ్యూలను ఎన్నికైనారు.

రాష్ట్ర జూడిషియల్ సర్వీసుకు ఎన్నికైనట్టుగా కడచిన సంవత్సరం జూన్ 11వ తేదీన పిటిషనర్‌కు తెలియజేశారు. అయితే, ఆశ్చర్యకరమేమంటే జిల్లా మున్సిఫ్‌లను నియమిస్తూ ప్రభుత్వం అక్టోబర్ 10వ తేదీన జారీచేసిన ఉత్తర్వులో పిటిషనర్ పేరు లేదు. ఆయన వాకబుచేయగా జనవరిలో సంబంధం వున్నవన్ని ఆరోపణపై ఆయన పేరును ప్రభుత్వం మినహాయించిందట.

కడచిన సంవత్సరం జనవరిలోపే పోస్టు ప్రాథమిక పరీక్షలకు రాజీనామా ఇచ్చినట్టు, అంతకుముందు కాళహస్తి ప్రాంతం జనసంఘానికి అధ్యక్షుడుగా పనిచేసినట్టు పిటిషనర్ పేర్కొన్నారు.

ప్రభుత్వోద్యోగులకు రాజకీయ పార్టీలతో సంబంధం వుంటే అవర్నరంగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమని, ఏ పార్టీతో నైనా సంబంధం వుంటేనే అర్థం ప్రభుత్వపరంగా పనిచేసినట్టు పిటిషనర్ వాదించారు.

యుద్ధ ఖైదీల పేర్ల జాబితా అప్పగింతకు ఈజిప్టు సమ్మతి

కయిరో, అక్టోబర్ 30— తమ అధీనంలో వున్న ఇజ్రాయెలీ యుద్ధ ఖైదీల పేర్ల జాబితాను రెడ్‌క్రాస్ సంస్థకు ఈజిప్టు నేడు అప్పగించనున్నట్టు తెలుస్తున్నది.

ఆ పేర్ల జాబితాను అప్పగించడానికి ఈజిప్టుతో ప్రభుత్వం నిర్ణయించినట్టు, అధికార వార్తా పత్రిక అల్ అహ్రామ్ నేడు తెలియజేసింది.

అయితే అక్టోబరు 22 కాల్పుల విరమణ రేఖకు ఇజ్రాయెల్ ఉపసంహరించుకోవాలని ఈజిప్టు కొక్కి చెప్పింది.

యుద్ధ సందర్భంలో రిజర్వ్ ఇవ్వబడిన ఇరువైపుల సైనికులను తిరిగి మోహరించడానికి 2500 లారీలను ఏర్పాటు చేయవలసిందని ఇజ్రాయెల్ ఒక విదేశానికి అప్పగించింది.

ఇజ్రాయెలి ప్రభుత్వం నిష్కృష్ట రేఖను కొంతమేరకు పెంచినట్టు నేడు ప్రకటించింది.

ఇజ్రాయెలి ప్రధాని ప్రకటన

తమకు ఇవ్వబడినవి అయినవా, అమెరికా, సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఆమోదించిందని ప్రధాని గోల్డామీర్ కన్నతమ సైనికులకు తెలియజేశారు

మూడవ సమావేశం

పారిస్ ఎపి, అక్టోబర్ 30— ఇజ్రాయెల్, ఈజిప్షియన్ అధికారులు మూడవ పర్యాయం పన్నిన సమావేశమై, యుద్ధఖైదీల సమస్యను గురించి చర్చించినట్టు ఇజ్రాయెలీ ప్రతినిధి తెలియజేసింది.

తాము ఏడువేల మందికిపైగా అరబ్బులను ఖైదీలుగా పట్టుకున్నామని, ఈజిప్టు సిరియాలు సుమారు 450 మంది ఇజ్రాయెలీలను ఖైదీలుగా పట్టుకున్నట్టు తొలుత ఇజ్రాయెలీ సైనికవర్గ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సమితి అధికారుల ఆధ్వర్యంలో ఇజ్రాయెల్ ఆదీనంలో వున్న కయిరో-సూయెజ్ రోడుమీద ఈ సమావేశం జరిగిందని ఆ ప్రతినిధి చెప్పారు.

ఈజిప్షియన్లు స్వాధీనంలో వున్న యుద్ధ అయిదేళ్ల వివరాలుగురించి ప్రధానంగా చర్చించినట్టు ఆ ప్రతినిధి ఒకరు ప్రకటనలో తెలియచేశారు.

అయితే, వివరాలు తెలియజేయలేదు. యుద్ధ ఖైదీల మార్పిడికి ఇజ్రాయెల్ సిద్ధంగా వున్నట్టు తొలుత సమితి- అధికారి ఒకరు చెప్పారు

ఇదొక వర్యాయం సమావేశం కావడానికి అంగీకరించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, కాలం, తేదీ పేర్కొనలేదు.

సమావేశం రేపు జరుగుతుందని ఇజ్రాయిలీ ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు

వాషింగ్టన్‌లో సాదత్ దూత చర్చలు

(1 వ పేజీ తరువాయి)

తిరిగి సమావేశంకావాలని ఉభయ పాయలు అంగీకరించారు.

సమావేశం వివరాలను ఈజిప్టు అధికారులుగాని, అమెరికా అధికారులుగాని వెల్లడించలేదు. పామీ, కిసింజర్ మాత్రం చర్చల గురించి సంతృప్తి వెల్లడించారు.

మొదటి సమావేశం ముగిసగానే "సమావేశం సంతృప్తికరంగా సాగింది." అని పామీ వ్యాఖ్యానించారు. కిసింజర్ సమావేశానికి అంగీకరించడం సంతోషదాయకమని అయిన అన్నారు

"మీరు అంగీకరించారా?" అని ప్రశ్నించగా, కిసింజర్ అవునని సమాధానం చెప్పారు. "యుద్ధ విరమణ గురించి, తరువాతి సంప్రదింపుల గురించి చర్చించాము" అని ఆయన అన్నారు.

సంప్రతింపులు ప్రారంభించడానికి వరకుగా, ఇజ్రాయెల్ ఆక్రమిత అరబ్ భూభాగాలనుంచి వైదొలగాలన్న డాలనను పామీ వివరించారని ఇతర అధికారులు చెప్పారు.

ఈజిప్టు జాతీయ విదేశాంగ మంత్రి, ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ పత్రికా విలేకరి అయిన ఇస్మాయిలీ పామీ విన్న సమాధానాలు వాషింగ్టన్ చేరుకున్నారు.

పామీ, కిసింజర్ చర్చలలో అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి జోసెఫ్ సిస్కో, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

పత్రికా సమావేశం పరిష్కారానికి ఇప్పుడు అవకాశాలు హెచ్చుగా ఇన్నాయని హెన్రీ కిసింజర్ అన్నారు. ఈ యుద్ధం వల్ల ఎన్నడూ పరిస్థితుల కొనసాగింపు అనాధ్యమని తమ ఎజెండాను గ్రహించడమే దీనికి కారణమని ఆయన వివరించారు.

"తమకు ఎజెండా తీవ్ర నిరాశకు గురి అయినవి" అని ఎత్తిచూపినా ప్రస్తుతిపై ప్రజాప్రతినిధుల సభ విదేశ వ్యవహారాల కమిటీకి వివరించిన తదనంతర విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

సైనిక పరిష్కారంకోసం ప్రయత్నిస్తే, అగ్రరాజ్యాల ఘర్షణకు అవకాశం కల్పించడం మినహా ఒరిగేదేమి లేదని ఉభయులకూ ఇప్పటికి తెలుసుకోవివుంటారు అని ఆయన అన్నారు.

జంట నగరాల వార్తలు

యువజన కాంగ్రెసు కమిటీ తీర్మానం

హైదరాబాద్, అక్టోబర్ 31— ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శ్వింటాలీ 110 రూపాయలుగా వుండగా, విద్యుత్ పేకరణ ధరను కేంద్ర ప్రభుత్వం క్వింటాలీ 140 రూపాయలుగా నిర్ణయించడాన్ని విడి యువజన కాంగ్రెసు కమిటీ వేడుక తీర్మానంలో తీవ్రంగా విమర్శించింది.

కేంద్ర ప్రభుత్వం పరిధాన్ని విద్యుత్ రంగాన్ని అభివృద్ధికి ప్రాముఖ్యతనిచ్చారని ఆమె వివరించారు. శాస్త్రీయ సాంకేతిక శాస్త్ర అభివృద్ధికి తగినంత అవకాశం కల్పించాలని ఆమె చెప్పారు.

యు. పి. గవర్నర్ త్వరలో నగరానికి రాక

హైదరాబాద్, అక్టోబర్ 30— ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ అజ్జీజ్ అలీ ఖాన్ నవంబరు 11వ తేదీన ఇక్కడ పర్యటిస్తారు. ఆయన 13వ తేదీన ఇక్కడినుంచి న్యూఢిల్లీకి వెడతారు.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

మానవుని ఆత్మశక్తి

జిడ్డుకృష్ణమూర్తి వెల్లడించిన మానవుని ఆత్మశక్తి ఎప్పుడూ అచ్చెరువు గొలుపుతూ వుండేది ఎవరికైనా అంటే: ఆత్మశక్తి ఎప్పుడూ అద్భుతావహమైనదే. అది అజేయమైనది. అది అతీతమైంది అవరోధాలు దాటాక లేనదే చెప్పవచ్చు.

ఈ సత్యాన్ని వస్తువుగా తీసుకుని ఆర్థర్ వ్యాలెస్ "ఓవర్‌కమింగ్ హ్యాండీక్యాప్స్" అనే చక్కని పుస్తకం వ్రాశారు. (ది పి. టి. బి బుక్ కంపెనీ, ఎమ్యు కేషన్ ఎన్క్లేవ్, బెంగుళూరు-4. వెల అయిదు రూపాయలు).

అనిటివాడైనా, బ్రాడ్లీస్ స్టయిన్‌మిట్జ్ గొప్ప ఇంజనీరు కాలిగాడు. చివరికి వాడి నా జేబోవన్ వాద్యాన్ని సంగీతకారులలో అగ్రగణ్యుడయ్యాడు. రోగిష్టి అయినా ఆర్. ఎన్. స్టీవెన్‌సన్ ఉత్తమ రచయితగా పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నాడు. విశ్వదారిద్ర్యంతో, విశ్వవిఖ్యాత దాల్య జీవితాన్ని గడిపిన ప్యారడే గొప్ప శాస్త్రవేత్త కాలిగాడు. ఎడిసన్ గొప్ప ఇన్‌వెంటర్ కాలిగాడు. ఇలాగే మరెందరో మహామహులు జారీకమైన తమ లోటుపాట్లను లెక్కచేయక మానవ పురోగతికి దోహదం చేయాలిగాడు.

ఈ పుస్తకంలో ఇటి పదిహేనుగురు మహనీయుల జీవిత చరిత్రలను వ్యాలెస్ పొందుపరచారు. వీరిలో ప్రతి ఒక్కడు అజేయ మానవశక్తికి ప్రతీకగా కీర్తింపదగినవారే. ఈ సంపుటి పిల్లల కొసం వ్రాసినప్పటికీ దాన్ని చదివేందుకు, దీనిపట్ల ఆసక్తి కలిగివారి అవసరం లేదనే వారిని ఇది ప్రేరేపించగలదని ఆశించవచ్చు.

జీవవాక్యం

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్లులో తెలంగాణా విద్యార్థులకోసం కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం గురించి కన్నమొన్నటివరకు (అరు మాసాల పథక రచన వరకు తీవ్రంగా ఆలోచించడం, చర్చించడం జరిగినవి. ప్రతి ఒక్కడు కాకతీయ విశ్వవిద్యాలయం కనుమరుగు మేర లోపిది అని ఆశాజనకంగా కలలుకన్నారు.

పట్టుపరిశ్రమ ఏర్పాటు తెలంగాణాలో ముఖ్యంగా విద్యా విషయంలో కరాకరమ పెంపొందించినది.

కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోతే విద్యావకాశాలలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల మధ్యవున్న అసమానత్వం అలాగే శాశ్వతంగా వుండిపోతుంది.

ఈ విధంగా జరగకుండా ఉండేందుకు కాకతీయ విశ

వేర్వేరు బ్యాంకుల మధ్య సమన్వయ సాధన కృషి

కర్నూలుజిల్లా సంప్రతింపుల సంఘం సమావేశంలో పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 30— కర్నూలు జిల్లా బ్యాంకర్స్ సంప్రతింపుల సంఘం సమావేశం మొన్న ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎన్. అప్పి. రావు అధ్యక్షతన జరిగింది. కర్నూలు జిల్లాలో బ్యాంకుల ద్వారా వ్యవసాయ కృషి గురించి సమావేశంలో చర్చించారు.

కర్నూలు పట్టణంలోని బుధవారపు పేటలో పండితేట్ బ్యాంకు కొత్త బ్రాంచిని తెరవనున్నారు.

ఐహు వంశస్థులనుంచి ఋణ సహాయం పద్ధతిని విస్తరించడానికి చర్యలు గురించి కూడా చర్చించారు.

సహకార బ్యాంకులకు, వాణిజ్య బ్యాంకులకు మధ్య, మరింత సమన్వయ సాధనకు దైనందిన చర్యలను గురించి కూడా చర్చిలించారు.

విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాలు కల్పించే పథకంక్రింద అడ్వాన్సులకు సంబంధించి చేసిన కృషిని కూడా చర్చించారు.

పన్నుకాడు వర్గాలకు సహాయం చేసే పథకంకింద బ్యాంకుల ఋణాలకోసం పెట్టుకున్న దరఖాస్తులనన్నిటినీ అధికారులు పరిశీలించి అర్హులకు ఋణాలు ఇవ్వడానికి చర్యలు గురించి కూడా చర్చించారు.

సమావేశంలో పాల్గొన్నవారు: శ్రీ టి. ఎన్. అప్పి. రావు, కర్నూలు జిల్లా కలెక్టర్; శ్రీ ఎ. ఎస్. రావు, ఎ. డబ్ల్యు. డి. మాజీ చీఫ్ ఇంజనీరు; శ్రీ గోపాలన్, మూసరింగ్ ఇంజనీరు; శ్రీ సుంకు పడ్డి, విజయా బ్యాంకు మూసరింగ్ ఇంజనీరు; శ్రీ గౌరీ శంకరం, డిజైన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు; శ్రీ రామకృష్ణారావు, కొత్తగూడెం థర్మల్ కేంద్రం ఇ. ఇ.; శ్రీ రామశాస్త్రి, ఇబ్రహీంపట్నం థర్మల్ కేంద్రం ఎ. ఇ.; శ్రీ సత్యనారాయణరావు, ఇతర అధికారులు వున్నారు.

నల్గొండలో పశుశాల, వ్యవసాయ గిడ్డంగి

మార్కెటింగ్ డైరెక్టర్‌చే శంకుస్థాపన

నల్గొండ, అక్టోబరు 30— ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ వెంకట రమణయ్య మొన్న ఇక్కడి మార్కెట్ యార్డులో 65 వేల ఖర్చుతో నిర్మించిన తలపెట్టిన పశుశాలకు, వ్యవసాయ గోదాముకు శంకుస్థాపన చేశారు.

అలేరు, నల్గొండ, మార్యాపేట, నల్గొండలలో గోదాముల నిర్మాణానికి పన్నుకాలు రైతుల ఆదాయవృద్ధి పథకాల క్రింద 3.28 300 రూపాయలు కేటాయించబడుతున్నదని ఈ సందర్భంగా శ్రీ వెంకట రమణయ్య తెలియజేశారు.

పశువుకు అస్వస్థత దహించిన కానవచ్చుడు శ్రీ శ్రీనివాసరావు తిప్పర్తిపల్లి వద్ద మార్కెట్ వేలకోల్పాలని కోరారు.

నల్గొండ మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ పెద పెంకట రామారావు స్వాగతం పలికారు. కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ జోగిరాజు వందనసమర్పణ చేశారు.

విజయపురిలో బ్రిడ్జి పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, అక్టోబరు 30— కాంట్రాక్ట్ బ్రిడ్జి ప్రాజెక్టు పింగ్ రోలింగ్ ట్రాప్ పోటీలు నవంబరు 9, 10, 11 వ తేదీలలో నాగార్జునసాగరులో జరపడానికి నిశ్చయించారు.

మూసరింగ్ ఇంజనీరు శ్రీ డి. రాజేంద్రకుమార్ అధ్యక్షులుగా, శ్రీ ఎం. జనార్దనరావు కార్యదర్శిగా టోర్నమెంటు ఏర్పాటు కమిటీని ఏర్పాటుచేశారు.

డూప్లికేట్ బ్రిడ్జి మాచర్ల ప్రేయర్స్ టోర్నమెంట్‌లో పోటీలను జరపడానికి వీరు నిర్ణయించారు.

పోటీలలో పాల్గొనదలచిన వారు ఎంట్రీలను నవంబరు తొమ్మిదవ తేదీలోపల "శ్రీ ఎం. జనార్దనరావు, బ్రిడ్జి టోర్నమెంటు కార్యదర్శి, హెడ్ కాంటీ పోస్టు, నాగార్జున సాగరు, నల్గొండ జిల్లా" చిరునామాకు పంపవచ్చు.

టోర్నమెంటులో పాల్గొనేవారికి ఉచిత వసతి సౌకర్యాలను ఏర్పాటుచేశారు.

నృత్యపోటీలు

గౌతమ బాలవిహార్ సంస్థ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, అక్టోబరు 30— స్థానిక "గౌతమ బాలవిహార్" ఆధ్వర్యాన రాష్ట్రస్థాయిలో ఇటీవల నాట్యోత్సవాలను పైభవంగా జరిపారు. భారత కళాప్రవర్తక శ్రీ వటరాజ రామకృష్ణ విటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పలు పరిషత్తు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

నాట్యోత్సవం ప్రత్యేక వంటకను నల్గొండ జిల్లా పోరీసు సూపరింటెండెంట్ శ్రీ గుడుపారావు ఆవిష్కరించారు. శ్రీ పలరాజ రామకృష్ణను సన్మానించారు. కార్యదర్శి శ్రీ జె. ఎస్. రెడ్డి కృతజ్ఞతా స్వాగతం పలికారు.

విద్యాపోటీల విజేత కు మారి హేమాకమ, ఉమాభారతి ప్రత్యేక నాట్యప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

ఐహుమతి ప్రదానోత్సవం సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంగీత నాటక అకాడమీ స్పెషల్ ఆఫీసరు శ్రీ పరమహంస పాల్గొని ఐహుమతి ప్రదానం చేశారు. సభకు శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీ అయ్యంకి కాండవకృష్ణ ప్రసంగిస్తూ రాష్ట్రంలో కళాతన్యాన్ని నెలకొల్పవలసిన తల్లిదండ్రులు, పెద్దలు కొనవలసిన బాధ్యతలను ఉత్సాహంగా వారికి కాస్త్రీ బంగా నేర్పే అధ్యాపకులు లేరన్నారు.

మూసరింటెండింగ్ ఇంజనీరు శ్రీ డి.వి. ఎస్. రాజు, శ్రీ డి. రాజేంద్రకుమార్ కూడా పాల్గొని ప్రసంగించారు.

శ్రీ వేదాంతం జగన్నాథశర్మ, శ్రీ అయ్యంకి కాండవకృష్ణ వ్యాయకర్తలుగా వ్యవహరించారు. వారిని సన్మానించారు.

గౌతమ బాల విహార్ వారికలు పోటీలలో పాల్గొనకుండా ప్రత్యేక ప్రదర్శనలిచ్చారు. సహకార కార్యదర్శి శ్రీ జె. ఎస్. రెడ్డి అభినందనలను తెలిపారు.

పోటీల ఫలితాలు

ఉత్తమ, కూచిపూడి నాట్యంలో సీనియర్స్: ప్రథమ ఐహుమతి: కుమారి బి. కళ్యాణి; ద్వితీయ ఐహుమతి: పద్మరాజు శశి రేఖ. జస్పోలేషన్ ఐహుమతి: వల్లి శ్రీలక్ష్మి.

జూనియర్స్: ప్రథమ ఐహుమతి: కాడి మేటి శాంతి, ద్వితీయ ఐహుమతి: గుండి పద్మశ్యామల. జస్పోలేషన్ ఐహుమతి: వల్లి జయంతి.

ఇబ్రహీంపట్నం థర్మల్ కేంద్రం

ఇంజనీర్ల బృందం సందర్శన

విజయవాడ, అక్టోబరు 29— ఇబ్రహీంపట్నంవద్ద 70 కోట్ల రూపాయలవ్యయంతో నిర్మింప తలపెట్టిన థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపనకు ఉద్దేశించిన స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. శ్రీనివాసరావు నాయకత్వాన ఒక ఇంజనీర్ల బృందం నిన్న, నేడు సందర్శించింది.

ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు 700 ఎకరాల స్థలం కేటాయించబడింది. భూమి ఎదునుచేయడం వంటి ప్రాథమిక కార్యక్రమాల నిర్వహణ చేపట్టడానికి నిర్ణయించారు.

శ్రీ మల్లెల పద్మనాభరావు మున్నగు స్థానిక ప్రముఖులు అధికారులకు స్వాగతం చెప్పి స్థల పరిశీలనలో వారికి సహకరించారు.

బృందంలో శ్రీ శ్రీనివాసరావుతోపాటు ప్రాజెక్టు విభాగం చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఆర్. ఎన్. రావు, పి. డబ్ల్యు. డి. మాజీ చీఫ్ ఇంజనీరు శ్రీ గోపాలన్, మూసరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ సుంకు పడ్డి, విజయవాడ మూసరింటెండింగ్ ఇంజనీరు శ్రీ గౌరీ శంకరం, డిజైన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామకృష్ణారావు, కొత్తగూడెం థర్మల్ కేంద్రం ఇ. ఇ. శ్రీ రామశాస్త్రి, ఇబ్రహీంపట్నం థర్మల్ కేంద్రం ఎ. ఇ. శ్రీ సత్యనారాయణరావు ఇతర అధికారులు వున్నారు.

శ్రీకాకుళంలో జూనియర్ కాలేజి

స్థాపనకు కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 30— 1973-74 నుంచి శ్రీకాకుళంలో ఒక జూనియర్ కాలేజి ప్రారంభించే నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని స్థానిక పురప్రముఖుల సమావేశంలో తీర్మానించాడు. జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ జి. శ్రీరాములు నాయుడు ఈ కమిటీకి అధ్యక్షులుగాను, శ్రీ బి. రామగోపాలరావు ఉపాధ్యక్షులుగాను శ్రీ బి. ఎస్. శాస్త్రి కార్యదర్శిగాను, శ్రీ సున్నా అప్పయ్యరావు సహాయకార్యదర్శిగాను, డాక్టర్ పి. వి. రాజారెడ్డి కోశాధికారిగాను వుంటారు.

ట్రాక్టర్ల మరమ్మతులో రైతులకు శిక్షణ

తిరుపతిలో కోర్సు నిర్వహణకు సంకల్పం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, అక్టోబరు 30— ట్రాక్టర్ల నిర్వహించడం, చిన్న చిన్న మరమ్మతులు చేయడంలో శిక్షణ ఇచ్చే వ్యవస్థకాలిక కోర్సు నొకదానిని శ్రీకాళహస్తి రైతుల శిక్షణ కేంద్రం వారు ఏర్పాటు జిల్లా వ్యవసాయ కళాశాలలో నవంబర్ 18 వ తేదీనుంచి 17 వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

తిరుపతి వ్యవసాయ కళాశాల ఇంజనీరింగ్ విభాగం వారు శిక్షణనిస్తారు. ట్రాక్టర్లు లేదా నిర్దిష్ట వ్యవసాయ యంత్రాలు కలిగినవారికి ఇందులో ప్రవేశంవుంటుంది. ఆసక్తిగలిగిన అభ్యర్థులు తమ పి. డి. ఓ.ల వద్ద పేర్లను నమోదుచేయించుకొనాలి దినపరి ఆహార ఖర్చులను వెళ్లిస్తారు. రాను పోను ప్రయాణ ఖర్చులను, తదితర ఖర్చులను అభ్యర్థులే భరించవలసి వస్తుంది.

శ్రీమతి రాజేశ్వరి మూర్తి ఐహుమతి ప్రదానం చేశారు. నెహ్రూ యువక కేంద్రం కన్వీనర్ శ్రీ రామలింగారెడ్డి ప్రసంగించారు. శ్రీ జయరామకృష్ణ వందన సమర్పణ చేశారు.

138 ఆహార ధాన్య వాణిజ్యం లైసెన్సులు రద్దు

చిత్తూరు జిల్లాలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, అక్టోబరు 30— ఒక్కరోజులో ఆహారధాన్యాల దొంగవ్యాపారం కేసులను ఈ నెల 23 వ తేదీ వరకు 93 పట్టుకున్నట్లు, ఆ సందర్భంగా వాటిలో లక్షల రూపాయల విలువగల ఆహారధాన్యాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ సి. అప్పనరావు తెలియజేశారు.

జిల్లాలో 439 ఆహారధాన్యాల బోకు వ్యాపారం లైసెన్సులు వున్నాయి వి. దర్యాప్తు జరిపిన అధికారుల అక్రమ వర్తకులు అనుసరిస్తున్న 138 లైసెన్సులు రద్దు చేసినట్లు అయన చెప్పారు.

గ్రామాధికారులకు శిక్షణ

జనన మరణాల రిజిస్ట్రేషన్, కుటుంబ నియంత్రణ కార్యక్రమంపై ఇక్కడి తాలూకాపనిలో ఇటీవల ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు 70 మంది గ్రామాధికారులు హాజరయ్యారు.

విశాఖ రేవులో సోవియెట్ నౌక

సిబ్బందికి సన్మానం

విశాఖపట్నం, అక్టోబరు 30— ఏడవ రోజులో, ఏరూపంలో సోవియెట్ యూనియన్ ఇండియాకు ఆహారధాన్యాలసహాయం అందజేసిందో అని ప్రత్యేక ప్రాధాన్యత కలిగివున్నదని విశాఖ పోర్టుట్రస్టు చెయిర్మన్ శ్రీ బి. కె. రావు పేర్కొన్నారు.

విశాఖరేవుకు 13,000 టన్నుల ఆహార ధాన్యాలను తీసుకొని వచ్చిన సోవియెట్ నౌక కెప్టెన్‌కు, ఆ నౌక సిబ్బందికి జరిపిన సన్మాన కార్యక్రమం సందర్భంగా శ్రీ బి. కె. రావు పైవిధంగా పేర్కొన్నారు.

నౌక కెప్టెన్ ప్రెసిడెంట్ గ్రిగరీ ఉచిత రీతిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

తూర్పుగోదావరిజిల్లాలో అతివృష్టివల్ల పైర్లకు దెబ్బ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబరు 30— ఈ సంవత్సరం జూలై నెలలో బాగుగుంటుందని ఆశాభావంతో వున్న తూర్పు గోదావరి జిల్లా రైతులకు, గత పది రోజులుగా భారీ వర్షాలు పడటంతో నిరాశ చెందారు. ఈ వర్షాలవల్ల చెల్లా ప్రాంతంలోని పంటలు బాగా దెబ్బ తింటాయని భావిస్తున్నారు. గత సంవత్సరం అక్టోబరు నెలలో కూడా భారీ వర్షాలు పడి, పంటలు రావడంతో పంటలు బాగా దెబ్బ తిన్నాయి.

భారీ వర్షాలవల్ల వేలాది ఎకరాలలో వున్న కోత కోసిన వరిపంట పూర్తిగా దెబ్బతిన్నది. తొలకరి ఆలస్యంగా ప్రారంభించడం వల్లా ఆలస్యంగా నాటడం, దీని తగినంతగా నిప్పలు కాకపోవడం, మధ్యలో వర్షాభావం వల్ల పంట దిగుబడి 20 శాతం వరకు తగ్గవచ్చునని అంచనా వేస్తున్నారు.

అవసరం లేని డెల్టా ప్రాంతంలో భారీ వర్షాలు, అవసరమైన మెట్ట ప్రాంతాలలో చెదురు మదురుగా వర్షాలు పడటం జరిగింది. ఈ జిల్లాలో ముసురు పట్ట ఎక్కువగా వేస్తాడు. జిల్లాలో సాగుజేసే మొత్తం 6 లక్షల ఎకరాలలోను 40 శాతం భూమిలో ముసురు పైరు వేస్తారు. వర్షాలు విపరీతంగా పడుతుంటే పంట కోయలేనా ఎక్కువ దిగుబడి వస్తుంది. పైగా ధాన్యం రేటు ఎక్కువ. గడ్డి కూడా ఎక్కువలుకు మంచి ఆహారం, అందువల్ల ఈ జిల్లాలో రైతులు ముసురు పరివంగడం ఎక్కువగా వేస్తారు. అయితే, ఆ ధాన్యం నీటిలో ఎక్కువ కాలం వుంటే గింజలు రాలిపోవడం, మొక్కు మొలవడం జరుగుతుంది. అందువల్ల ఇప్పుడు కురిసిన భారీ వర్షాలవల్ల ఆ పంట పూర్తిగా దెబ్బతింటుంది.

అంతేకాకుండా, కోస్తా ప్రాంతం అంతటినీ తూర్పు ప్రాంతం, ఆ ప్రాంతంలో వేసిన ముసురుపంటకు 'రోమ, తెగులు అరిగింది, ఇందువల్లకూడా పంట దిగుబడి కొత్తి ప్రాంతంలో తగ్గే అవకాశమున్నది.

అక్కుపక్క, స్వల్పకాల పంటలైన జగిన్నాథ్, విజయ, ఆలస్యంగా నాటిన ముసురు పైర్లు ఇప్పుడు పాలు పోసుకుంటున్నాయి. భారీ వర్షాలవల్ల గింజకట్టం మారిపోవటం వరదనీటిలో ఎక్కువకోతలు ముదిగి వుండటంవల్ల మొక్క మొలవటం ప్రారంభమైంది.

ధాన్యం నాణ్యంగా లేదని చెప్పి ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే, అయిదు రూపాయలు తక్కువ చెల్లిస్తున్నారని రైతులు ఫిర్యాదుచేస్తున్నారు. ప్రభుత్వం గనుక రైతుల సహాయానికి ముందుకు రాకపోతే, పంట దిగుబడి తక్కువకావడమేగాక, తడిసిన ధాన్యాన్ని తక్కువ ధరకు కొనడం వల్ల రైతులు విపరీత నష్టానికి గురౌతారు.

ఈ ఖరీఫ్ సంవత్సరంలో జిల్లాలో ఒక లక్ష టన్నుల విద్యుత్. మిర్చి నుంచి ఉత్పత్తిద్వారా నుంచి లెవీ రూపంలో వసూలు చేయాలనుకొన్నారు. కానీ భారీ వర్షాలవల్ల వ్యవహారమంతా అధికారులు అంచనాలు తలక్రిందులైనాయి.

సేకరించదలచుకున్న ఒక లక్ష టన్నుల విద్యుత్తులో, ఇప్పటికే దాదాపు సగం, మిర్చి ద్వారా 20 వేల టన్నుల విద్యుత్ వసూలు చేయాలనుకున్నారు. మిగిలినది లెవీరూపంలో విద్యుత్ మిల్లులనుంచి వసూలు చేయాలనుకున్నారు.

మిల్లులనుంచి 50 వేల టన్నుల విద్యుత్ వసూలు చేయవలసివుంటుంది. 75 వేల టన్నుల విద్యుత్ వసూలు చేయడం అన్యాయమని, జిల్లా ప్రజల ఆహార వాణిజ్య సంఘం 40 వేల టన్నులకుమించి విద్యుత్ మిల్లులనుంచి ఇవ్వలేమని విద్యుత్ మిల్లుల యజమానులు భావిస్తున్నారు.

అయినా ఈ సీజన్‌లో 50 వేల టన్నుల విద్యుత్ ఇవ్వటానికి తమ సంసిద్ధతను తెలియజేశారు.

మిల్లు యజమానులు అదనపు కృషిచేస్తే జిల్లాలో ఒక లక్ష టన్నులలియ్యం సేకరించడం కష్టంకాదని అధికారులు భావిస్తున్నారు. దొంగ రవాణా జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు, లక్ష్యం సాధించటంలో పూర్తిగా తొడ్పడవలసిందని మిల్లు యజమానులకు జిల్లా కలెక్టరు శ్రీ రంగాచారి విజ్ఞప్తి చేశారు.

బుణాల సేకరణలో గిరిజనుల కష్టాలు

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబరు 30— తూర్పుగోదావరిజిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించి వచ్చిన అనేక గిరిజన గ్రామాలు వున్నాయి. అందువల్ల, దూరాలకు వెళ్లాలి ఇవ్వవలసిందని, కోఆపరేటివ్ సంఘాలనుంచి, వ్యాపారులనుంచి ఋణాలు తెచ్చుకోవడానికి వారికి వీలుకలగడంలేదని జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. రంగాచారి ఇటీవల ఇక్కడి ఏజెన్సీ అభివృద్ధిబోర్డు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

అందువల్ల, గిరిజన రైతులకు వి రసాలు, ఎరువులు, ఎద్దులు కొనుక్కొనటానికి 50 శాతం వడ్డీతో పద్ధతిపైన, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ విడుదలచేసిన మొత్తాన్ని అప్పు చేయవలసిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారిని, దాలాగు ఏజన్సీ సమితుల వి. డి. ఓలను కోరారు. మిగిలిన 50 శాతాన్ని ఇంతకుముందే పన్నీడిగా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరేట్ విడుదల చేసింది.

వాలగు ఏజన్సీ సమితులలోని వ్యవసాయ కార్యక్రమాలను సమీక్షిస్తూ, రాజమండ్రి గిరిజన సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ క్షేత్రానికి బ్రాహ్మణ, జొన్న, రాగి, కూరగాయల విత్తనాలకు తగినంత ముందుగా ప్రతిపాదనలు సంపిందాలని వి. డి. ఓలను ఆయనకోరారు.

జిల్లా పశు వైద్య శాఖాధికారి డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, గిరిజనులకు పాడి పశువులను, గొర్రెలను ఉచితంగా పంపిణీ చేయాలని సూచించారు.

జిల్లా పశు వైద్య శాఖాధికారి డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, గిరిజనులకు పాడి పశువులను, గొర్రెలను ఉచితంగా పంపిణీ చేయాలని సూచించారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ సెలాషియన్ రాజు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి శ్రీ బోమయాజులు అందుకు సంబంధించిన ఇతర అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

అసోసియేషన్

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్ అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశం జాతీయ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జి. సత్యనారాయణ అధ్యక్షతన ఇటీవల ఇక్కడి జరిగింది.

నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ డి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ ఆర్. వి. ఎస్. మూర్తి, కార్యదర్శి, కోశాధికారి: శ్రీ ఎ. అబ్రహాం.

సంగ్రహ వార్తలు

రాజస్థాన్ మంత్రులకు శాఖల పంపిణీ

జైపూర్, అక్టోబర్ 29— రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషి నేడు తన మంత్రివర్గ సభ్యులకు శాఖలను పంపిణీ చేసినట్టు ఒక ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి శ్రీ జోషి అధీనంలో సాధారణ పరిపాలన హోం, పరిశ్రమల శాఖలతో సహా 18 శాఖలు వున్నాయి. వచ్చే నెలలో మంత్రివర్గం విస్తరణ జరిగిన తరువాత కొత్త మంత్రులకు అయన కొన్ని శాఖలను కేటాయిస్తారని తెలుస్తున్నది.

తమిళనాడుకు కేరళ విద్యుచ్ఛక్తి హెచ్చింపు

త్రివేంద్రం, అక్టోబర్ 29— కేరళ నుంచి తమిళనాడుకు నిత్యం సరఫరా అయ్యే విద్యుచ్ఛక్తిని వేటి నుంచి 6 లక్షల యూనిట్లకు పెంచినట్లు ఒక అధికార ప్రతినిధి నేడు ఇక్కడ తెలియజేశారు.

గత శనివారం నుంచి కేరళ తమిళనాడుకు 3 లక్షల యూనిట్లను సరఫరా చేస్తున్నది.

విద్యుచ్ఛక్తిపై కోత కొనసాగింపు

మద్రాసు, అక్టోబరు 29— విద్యుచ్ఛక్తి వాడకంపై విధించిన 15 శాతం కోతను సడలించడం వుండదని శ్రీ కరుణానిధి స్పష్టం చేశారు.

5 లక్షల ఖర్చుతో విశాఖ బీచ్ రోడ్డు నిర్మాణం

సముద్రపు కోత ముప్పునుంచి పట్టణం రక్షణకు

విశాఖపట్నం, అక్టోబర్ 30— విశాఖపట్టణంలో దాదాపుగా 5 లక్షల రూపాయలు వ్యయంతో బీచ్ రోడ్డు నిర్మాణాన్ని రేపు అధికారులు చేపట్టారు. ఔటర్ హార్బర్ ప్రాజెక్టు నిర్మాణం వల్లనే ఇది సాధ్యపడింది.

ఒక శతాబ్ది కాలంగా వున్న సముద్రపు కోత సమస్య, 1967, 69 లలో తీవ్రమయి, సముద్రం ఒడ్డున వున్న భవనాలు, మొత్తం పట్టణానికే ముప్పు తలెత్తించేటంత జటిల సమస్యగా తయారయిందని రేపు అధికారులు, ముగిసినవే అధికారులు తెలియజేశారు.

అయితే ఔటర్ హార్బర్ నిర్మాణం ప్రారంభంవల్ల, అప్పటినుంచి పట్టణంలోని ఒక భాగానికి సముద్రపుకోత నుంచి రక్షణ లభించింది.

నివేదికల ప్రకారం, మిగిలిన భాగం పట్టణాన్ని సముద్రపుకోత నుంచి రక్షించేందుకు సంవత్సరానికి 4.7 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక పోసేందుకు రేపు అధికారులు నిర్ణయించారు. ఈ విధంగా 57 అడుగుల లోతుల గొయ్యి నుంచి ఇసుక (సుమారు 1.8 కిలోమీటర్ల పొడవుగల పైపు ద్వారా 10 లక్షల టన్నుల ఇసుకను సముద్రంలో మేటవేసేట్లు చేశారు.

ఒడ్డు పొడవునా కోతను నివారించేందుకు 850 మీటర్ల పొడవుగల గోడను నిర్మించారు.

ఈ అన్ని ఏర్పాటువలన, అయిదు కిలోమీటర్ల పొడవుగల నీటిని సముద్రపు కోత నుంచి రక్షించవచ్చునని అధికారులు విశ్వసం వెలిబుచ్చారు.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

మందిరంలో సమాచార కేంద్రం, గ్రంథాలయం కూడా ఏర్పాటు చేస్తున్నారు.

సహకార పంచదార కర్మాగారం

జిల్లాలో నిర్మింప తలపెట్టిన తీపినీరి సహకార పంచదార కర్మాగారానికి అవసరమైన యంత్రాలు సరఫరా చేసేందుకు జిల్లా అధికారులు ప్రభుత్వ సంస్థ అయిన ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ (ఇండియా) లిమిటెడ్ సంస్థతో చేసుకున్న ఒక ఒప్పందంపై నిన్న సంతకాలు చేశారు.

జిల్లాలోని సహకార పంచదార ఫ్యాక్టరీలలో ఇది అయిదవది. ఈ రంగంలో రాష్ట్రంలో విశాఖజిల్లాదే ప్రథమస్థానం.

నల్లగొండ జిల్లాలో రోడ్ల అధ్వాన్నపు స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూర్‌నగరు, అక్టోబరు 30— నల్లగొండ జిల్లాలో ప్రజలకోరికపై కొత్త రోడ్లను నిర్మించి సంవత్సరాలు గడిచినా వాటిపట్ల శ్రద్ధ గైకొనని కారణంగా నేడు వటికారి స్థితి అధ్వాన్నపుపాలయింది.

హుజూర్‌నగరు నుంచి కోదాడ ప్రజల రోడ్డు అయికట్టు ప్రాంతంలో పుండడం వల్ల వాహనాల రద్దీ ఎక్కువ కావడంవల్ల మొత్తం 5 రోడ్డు దారి అధ్వాన్నంగా వున్నది.

గజం రోడ్డు కూడా కనీసం గుంటలు లేకుండా లేదు. ఈ రోడ్డుమీద జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు కత్యా తిరుగాడుతూ కొట్టుకుంటూరే కాని తగిన చర్యలకు పూనుకోరు.

అదే విధంగా హుజూర్‌నగరు నుంచి మిర్యాలగూడెం రోడ్డు కూడా అధ్వాన్నంగా తయారైంది.

బొగడ అయికట్టు ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో గజం కంటే ఇరువైపు రెండు వాహనాలు తిరుగుతున్నాయి. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారు.

మిర్యాలగూడెం నుంచి నల్లగొండ, నల్లగొండ నుంచి వయా తివ్వర్తి నకిరేకల్లు రోడ్డుకూడా అధ్వాన్నంగానే వున్నది.

పేడబ్ల్యు. అధికారులు ఈ విషయాలు గురించి తగు శ్రద్ధవహించి చర్యలు తీసుకొని రోడ్లను పునర్నిర్మించవలసిన పాగాడు అయికట్టు రైతు సంఘం కార్యదర్శి శ్రీ కె. వి. రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మెట్ట పైర్లకు నీరు

సవందరు ఆరంభంలో విడుదలకు నిర్ణయం

నల్లగొండ, అక్టోబర్ 30— నవంబరు మొదటి వారంలో జిల్లాలో మెట్ట పంటలు సాగు చేస్తున్న 26 వేల ఎకరాలకు మూసీ నది నీరు వదలాలని నల్లగొండ జిల్లా నీటి పారుదల అభివృద్ధి బోర్డు నిర్ణయించిందని జిల్లా కలెక్టరు మొన్న ఇక్కడ చెప్పారు.

నీరు గమనార్థం అయితే ఇంకా ఎక్కువ పొలానికి నీరు వదలడం జరుగుతుందని అయన తెలియజేశారు. దండి ప్రాజెక్టు క్రింద 8,500 ఎకరాలకు కూడా నీరు వదలగలరని అయన చెప్పారు.

మూసీ క్రింద సాగు చేయబడుతున్న భూమిని శాశ్వత ఆయకట్టులో చేర్చడానికి ఒక ప్రతిపాదన పరిశీలించబడుతున్నదని కలెక్టరు తెలియజేశారు.

ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కొత్త డైరెక్టర్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 21— 1973-74 సంవత్సరానికి రాష్ట్రపతి ఈ క్రింది ఎనిమిది మందిని ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్స్ బోర్డు సభ్యులుగా నియమించారు. శ్రీ హృషీకేష్ ముఖర్జీ (బొంబాయి), శ్రీమతి శోభనాచంద్ర (బొంబాయి), శ్రీ ఎం. టి. వాసుదేవన్ నాయర్ (కాలికట్), శ్రీ అలీ వర్దార్ జాఫ్రీ (బొంబాయి) డి పి. ఆనంద టారిఫ్ కమిషన్ చైర్మన్ (బొంబాయి), శ్రీ తపన్‌సిన్హా (కలకత్తా), శ్రీ డి. కె. రంగవేకర్ ఎడిటర్, ఎకనమిక్ టైమ్స్ (బొంబాయి) శ్రీ హరీష్‌అన్వా డైరెక్టర్ (పబ్లిక్స్) కేంద్ర రేడియో సమాచారశాఖ.

కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీ వి. కె. కరంజియా నుంటారు.

ముస్లిలీగ్ మతిసంస్థ కాదని, అల్పసంఖ్యాక వర్గానికి చెందిన జాతీయ సంస్థ మాత్రమేనని శ్రీ మహమ్మద్ కోయా పేర్కొన్నట్లు తిరువనంతపురం వార్త.

గురువారం, నవంబర్ 1

విజయవాడ

ఉ॥ 8.20 అల్లూరి వెంకయ్య: వాద్య స్వరం. మ॥ 11.45 పృథ్వీరాజ్. సంయుక్త: ఆంగ్లంలో వాచకం: రభస: వి. లూథర్ ఇస్సాక్. 12.05 గిజాసవరావు జోషి: వయొలిన్. 2.10 చిత్రతరంగిణి. సా॥ 7.15 పొడుగు సింధు వత్తి రకాలు: సరితయం. 7.45 యువ సినీనటుడు లక్ష్మీకాంత్‌తో సరితయం. 9.15 శ్రీ. వన్యా వయ్య ఆంగ్ల ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6.40 మాతృకావళి: డాక్టర్ పి. రామకుందుడు. మ॥ 12.05 శ్రీపాద సుబ్బలక్ష్మి. 1.10 చిత్రవీణ. సా॥ 5.30 వి. ఎస్. పార్థసారథి అయ్యంగార్: గోటు వాద్యం. 7.15 బాల్యమధ్యమే మహాబలం: ప్రసంగం: వర్జీనియా పొగాకు పంటలో నా అనుభవం. 8.00 అభిజ్ఞుల అభిప్రాయం. 8.15 లలితసంగీతం: వి. వసంత. 8.30 ఆంగ్లంలో ప్రసంగం. 8.45 జానపద గేయాలు. 9.15 ఈ వారం అభిరి.

మద్రాసు — ఎ

ఉ॥ 6.35

నవంబరు 1వ తేదీన వెలువడుతుంది.

యోజన

ప్రణాళికా సంఘం తరఫున తెలుగులో ప్రచురింపబడే సచిత్ర పక్ష పత్రిక

భారతదేశంలో ఇప్పటి ఆర్థిక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపాలమీద ప్రముఖుల విషయాత్మక వ్యాసాలు.

ప్రణాళికలోని వివిధ రంగాల్లో మన విజయాలు. వైఫల్యాల గురించి, స్వేచ్ఛగా, నిస్సంకోచంగా జరిపే సమీక్షలు.

చందా

పాలుకు 5 రు.లు: రెండేండ్లకు 9 రు.లు: మూడేండ్లకు 12 రు.లు.

పట్టణాల్లో న్యూస్ ఏజెంట్లకు డిస్కౌంటు. వాపసు పదుపాయాలు ధారాళము.

ప్రకటనలకు అత్యంత శక్తివంతమయిన సాధనము.

ఇంగ్లీషు, హిందీ లేదా ప్రాంతీయ భాషల్లో 5 రు.లు అంతకు మించి మా ప్రచురణలుకొనే "యోజన" చందాదారులకు ప్రత్యేకంగా 20% మినహాయింపు.

చందా ఆర్డర్లకు, వ్యాపార షరతులకు ప్రకటన రేట్లకు

దయచేసి ఈ విలాసానికి వ్రాయండి :

ఎడిటర్ "యోజన" (తెలుగు)

పబ్లికేషన్స్ డివిజన్

(రేడియో సమాచార మంత్రిత్వశాఖ)

'శ్రీనికేతన్' 6-1-67/1ఎ (మొదటి అంతస్తు)

పబ్లిక్ గార్డెన్స్ రోడ్, హైదరాబాద్-500 004.

davp-73/384

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

మెట్టసాగులో సరికొత్త పద్ధతులు : శాస్త్రవేత్తల కృషి

హైదరాబాద్, అక్టోబర్ 30— ఇకపైన రైతులు ప్రకృతి వైపరీత్యాలకు విరాళ చెందవలసిన అవసరం వుండదని ఇక్కడి వ్యవసాయశాస్త్రవేత్తలు ధీరోక్తి పాయిస్తున్నారు.

1972-73 లో వచ్చినట్టుగా దారుణ దుర్భిక్షం పరిస్థితులలోనూ పంటలు పూర్తిగా నష్టంకాకుండా తప్పించడం ఇప్పుడు సాధ్యమేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

కడదిన మూడేండ్లుగా మెట్ట పాగు గురించి జరిపిన పరిశోధనలవల్ల శాస్త్రవేత్తలు ఈ ఆశావహమైన సందేశాన్ని రైతులకు యివ్వగలుగుతున్నారు.

ఇరిగేషన్ సౌకర్యాలు లేని భూములలో వర్షపునీటిని పెంచి, నిల్వచేయడం ఎలా అన్న విషయమై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు.

దేశంలో జరిగే ధాన్యోత్పత్తులు సుమారు 42 శాతం మెట్ట భూముల నుంచి వచ్చేవే. మొత్తం 12 కోటి 60 లక్షల హెక్టార్ల సాగు భూమిలో 10 కోట్ల హెక్టార్లకు పైగా భూమి.

1972-73 సంవత్సరంలో మెట్ట వ్యవసాయంగురించి సమన్వయపూర్వక పరిశోధనా పథకాన్ని అఖిలభారతస్థాయి నిర్వహించింది. కొత్త కార్యక్రమాలు అమలు జరిపింది.

ఇకపైన రైతులు దీర్ఘకాలంపాటు దుర్భిక్షానికి గురైనందున ఏంటి మాడిపోయిన పక్షంలో, ప్రత్యామ్నాయపు పంటను ఎన్నికచేసుకునేందుకు ఈ పరిశోధనల వల్ల వీలుకలుగుతుంది.

దేశం మొత్తంమీద సూతన ప్రయోగం. వివిధ వాతావరణ పరిస్థితులకల 23 కేంద్రాలలో అమలులో వున్నదిని పథకం నిర్వాహకుడు డాక్టర్ సి. హెచ్. కృష్ణమూర్తి చెప్పారు.

చివరికి 700 నుంచి 1000 మిల్లీమీటర్ల వర్షం పడేచోట్ల దుర్భిక్షం 50 శాతం వున్నప్పటికి, ఆందోళన, విరాళ పడవలసిన అవసరం లేదని, తాను, సహశాస్త్రవేత్తలు ఈ ప్రయోగ దశలో దృఢపుచేశామని ఆయన అన్నారు.

పంటను ఎలా రక్షించాలన్న విషయమై హయత్‌నగర్ వద్ద శాస్త్రవేత్తలు ప్రయోగాలు నిర్వహించారని అన్నారు.

గత ఏడాదిలో మాదిరిగా 60 రోజులపాటు వర్షాలు లేనందున నాట్లు పడిన పొలాలలో పంట ఎండిపోతున్న సందర్భాలలో ఈ సూతన ప్రయోగాలకు ప్రాధాన్యం రానున్నది.

మెట్ట భూములపై పరిశోధన, ప్రయోగాలు జరపడంవల్ల అఖిలభారత సమన్వయ సంస్థ "టెక్నాలజీ వృద్ధి పొందినది"గి అయిన అన్నారు.

ఈ సంస్థను భారత వ్యవసాయ శాస్త్ర పరిశోధనా మండలి కెనడా ప్రభుత్వం సహాయంతో నెలకొల్పింది.

కొత్త ప్రయోగాల మూలంగా హెక్టార్‌కు 3 క్వింటాల్స్ నుంచి 15 క్వింటాల్స్, అంటే అయిదు రెట్లు పంటలు రాలు బడిని పెంచవచ్చు.

హైదరాబాద్ సమీపాన వున్న ఇబ్రహీంపట్నం జిల్లాలోని ప్రయోగ కేంద్రం—యూపారం సందర్శించినప్పుడు వ్యక్తిగత వారికి శాస్త్రవేత్తలు ఈ విషయాలు చెప్పారు.

మెట్ట సాగు కొత్త పద్ధతులను అవలంబించేందుకు గ్రామాలలోని రైతులను ప్రోత్సహిస్తున్నారు.

మణిపాల్ వద్ద శ్రీ చవాన్‌కు నల్లజెండాల ప్రదర్శన

మణిపాల్, అక్టోబర్ 30— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నిన్న ఎయిర్ పోర్ట్ బిల్డింగ్‌నుంచి మణిపాల్‌కు బయల్దేరబోయేముందు కొంతమంది ప్రజలు అకస్మాత్తుగా నల్లజెండాలతో, "గో బ్యాక్", "మహాజన్ నివేదికను అమలు జరపాలి" అన్న నినాదాలతో నినాదాలతో నిరసన ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శన ఎంత త్వరగా, ఎంత అకస్మాత్తుగా ఏర్పాటైనదంటే, బొంబాయి నుంచి విమానంలో వచ్చిన శ్రీ చవాన్‌కు స్వాగతం చెప్పేందుకు వచ్చిన పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది, ఇతర పౌరులు, ప్రముఖులు విస్మయం చెందారు.

పోలీసులు వెంటనే ప్రదర్శకులపైకి ప్రక్కకు నెట్టి మంత్రి పోవడానికి దారి ఇచ్చారు.

మణిపాల్ వెడుతుండగా మధ్యలో శ్రీ చవాన్ కారును పాన్‌గోలా అనే గ్రామం వద్ద ఆపి, పూలమాలలు వేశారు.

ప్రదర్శన జరిపినవారు సమాజవాది యువజన సభ, పట్టులు, ధరల పెరుగుదలకు నిరసనగా ప్రదర్శన జరిపారు, పది మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఎల్.ఐ.సి. వ్యాపారం పెరుగుదల

చైర్మన్ శ్రీ కె. ఆర్. పూరి వివరణ

బొంబాయి, అక్టోబర్ 30— 1972-73వ సంవత్సరంలో జీవితబీమా కార్పొరేషన్ రు. 2065.20 కోట్ల మేరకు కొత్త వ్యాపారాన్ని చేసి బీమా వ్యాపారంలో ఒక రికార్డును సాధించిందని, అంతకుముందు సంవత్సరంలో రు. 1630-89 కోట్ల మేరకు బీమా వ్యాపారాన్ని చేసిందని ఎల్. ఐ. సి. చైర్మన్ శ్రీ కె. ఆర్. పూరి నిన్న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

గత మార్చి 31వ తేదీతో పూర్తి అయిన సంవత్సరపు ఎల్. ఐ. సి. 16వ వార్షిక నివేదికను కార్పొరేషన్ లెక్కలను శ్రీ పూరి విడుదలచేస్తూ, సంవత్సరంలో సంస్థసాధించిన కొత్త వ్యాపారం అధికంగానే వుండేదని, కాని దేశంలోని పెక్కు ప్రాంతాలలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు, విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పడిన అవరోధాల కారణంగా ఇంతమాత్రం వ్యాపారాన్ని చేయడం సాధ్యమైనదని అన్నారు.

సంవత్సరంలో జారీచేసిన 20,23,000 పాలసీలలో 67.8 శాతం పాలసీలను ప్రప్రథమంగా బీమాచేసినవారికి ఇవ్వడం జరిగింది.

అలాంటి పాలసీల సంఖ్య గ్రామీణ ప్రాంతాలలోనే ఎక్కువ.

వేతనాల పెరుగుదల పథకంక్రింద జరిగిన జీవితబీమా వ్యాపారం ఈ సంవత్సరంలో రు. 314.13 కోట్లనుంచి రు. 367.31 కోట్లకు పెరిగింది.

ఎల్. ఐ. సి. ఆదాయం ఆ సంవత్సరానికి ఆ సంవత్సరం వృద్ధి అవుతున్నది. 1972-73 లో రు. 526.02 కోట్లకు పెరిగింది. 1971-72 సంవత్సరంలో రు 448.99 కోట్ల ఆదాయం రాగా, అంతకుముందు సంవత్సరంలో రు. 394.23 కోట్ల మేరకు ఆదాయం వచ్చింది.

బీమా వ్యాపారం రు.70 కోట్లనుంచి 131 కోట్లకు, విరుదు 336 కోట్లకు వృద్ధి అయినదని శ్రీ కె. ఆర్. పూరి పేర్కొంటూ బాటి వివరాలను ప్రస్తావించారు.

శ్రీ ఖండూబాయ్ దేశాయ్ గుజరాత్ పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 30— ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూబాయ్ దేశాయ్ నవంబరు ఆరవ తేదీనుంచి గుజరాత్‌లో వారం రోజులపాటు పర్యటిస్తారు.

శ్రీ దేశాయ్ తమ పర్యటనలో అహమ్మదాబాద్, రాజకోట, సోమనాథ్‌లను సందర్శిస్తారు.

నవంబరు 13 వ తేదీన గవర్నర్ తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

నేటి రాత్రి 9-30 గం॥లకు వివిధ భారతిలో శ్రీమతి జమున వ్యాఖ్యానంతో "పని హృదయాలు" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

మణిపాల్ వద్ద శ్రీ చవాన్‌కు నల్లజెండాల ప్రదర్శన

ఎరువుల ఫ్యాక్టరీకి త్వరలో అనుమతి

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 30— ఇక్కడి 150 కోట్ల రూపాయల వ్యయంతో అయిదవ ప్రణాళిక కాలంలో నిర్మించతలపెట్టిన ఎరువుల ప్రాజెక్టుకు త్వరలో అనుమతి వస్తుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ వి. ఎస్. రంగాదారి మొన్న పాయంత్రం వెల్లడించారు. శ్రీ వెంకటేశ్వరా పైప్ రీక్లేమింగ్ ఇంజనీరింగ్ వర్క్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. అదే సమయంలో కాకినాడ రేవును రాష్ట్రంలో రెండవ పెద్ద రేవుగా అభివృద్ధి చేయడంకూడా జరుగుతుందని ఆయన చెప్పారు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఇదే పైప్ రీక్లేమింగ్ పరిశ్రమమాత్రమే. తూర్పు గోదావరి జిల్లాలోని 4800 వాహనాల అవసరాలను తీర్చడమేగాక, పశ్చిమ గోదావరి కూడా జిల్లాకు ఉపయోగపడుతుందని భావిస్తున్నట్టు కలెక్టర్ తెలియజేశారు.

ఈ పరిశ్రమను 1.50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుజేశారు. ఇందులో కాకినాడలోని స్టేట్ బ్యాంకు 92,000 రూపాయలు అడ్వాన్సుగా ఇచ్చింది. పారిశ్రామికవేత్తల షెడ్ దినం 58 000 రూపాయలు. ఇద్దరు వ్యవసాయదారులు, ఒక టెక్నోక్రాట్ కలసి ఈ పరిశ్రమ ఏర్పాటుజేశారు.

పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువస్తే, జిల్లాలో సముద్ర, అటవీ, వ్యవసాయ ప్రాతిపదికపై పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ముడిసరుకు లభ్యమౌతుందని. బ్యాంకుల ఆర్థిక సహాయం వుంటుందని కలెక్టర్ చెప్పారు.

50 ఎకరాల పారిశ్రామిక ప్రాంతాన్ని ప్రభుత్వం అమోదించగానే, పరిశ్రమలు ఏర్పాటుచేయడానికి అవసరమైన ప్రాథమిక అవసరాలను కల్పించడం జరుగుతుందని శ్రీ రంగాదారి చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడేందుకు ప్రాథమిక అవసరాలను సమకూర్చే సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. ఎల్. నరసింహారావు ప్రసంగిస్తూ తూర్పుగోదావరి జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని గురించి వివరించారు. ప్రభుత్వం చేసే వివిధ సహాయాలను ఉపయోగించుకుని, జిల్లాలో అనువైన పరిశ్రమలను ప్రారంభించవలసిందిని ఆయన విద్యావంతులైన నిరుద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ఆ విధంగా ఉపాధికల్పనకు, ఆర్థికాభివృద్ధికి తోడ్పడవలసిందన్నారు.

స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ వి. గోపాల్‌రాజు మాట్లాడుతూ, లఘుపరిశ్రమలకు స్టేట్ బ్యాంకు ఎంతో ఆర్థిక సహాయం చేయడంలో ముందున్నదని, ఇంతవరకు 300 కోట్ల రూపాయలు ఋణసహాయం చేసిందని ఆయన చెప్పారు. పారిశ్రామికాభివృద్ధికి, విద్యావంతులైన నిరుద్యోగులైన వారికి ఉపాధికల్పనకు చేస్తున్న ఏవిధి సౌకర్యాలను ఆయన వివరించారు.

లోపల ఆ పరిశ్రమ టెక్నికల్ పార్టనర్ శ్రీ కృష్ణారావు స్వాగతం చెప్పారు.

విద్యార్థినాయకుల విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 31— ఈ ఏడాది డిగ్రీ కోర్సులలో పెద్ద ఎత్తున విద్యార్థులు వస్ క్లాసులో ఉత్తీర్ణులయినందున, యూనివర్సిటీలోని అన్ని కాలేజీలను సీట్ల సంఖ్య పెంచాలని కోరుతూ ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు అయిదుగురు విద్యార్థి నాయకులు విజ్ఞప్తి చేశారు.

వారు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ఇతర విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్లు అయిపోయాయని. ఆంధ్ర యూనివర్సిటీ డిగ్రీ కన్నవారికి ఇబుటి ప్రాంతాలలో సీట్లు లభించలేదని దీనికి కారణం ఈ యూనివర్సిటీలో పేపర్లు అంచనాల వల్ల పరీక్షలు ఆలస్యంగా జరగడమేనని పేర్కొన్నారు.

ప్రకటనపై శ్రీయుతులు ఎం. వెంకయ్య నాయుడు, కె. భీమేశ్వరరావు, కె. శ్రీధరరావు, ఎం. హరిబాబు, ఎం. స్వామినాయుడు సంతకాలు చేశారు.

వాడియా జిల్లాలోని హిడమ్‌పూర్ సరిహద్దు గ్రామ కేంద్రం వద్ద కొండదుండగుడు కాల్పులు జరపగా పరిహద్దు భద్రతా దళానికి చెందిన ఒక జవాన్ తీవ్రంగా గాయపడినట్టు కృష్ణగిరి వార్త.

రేపే విడుదల





విజయవాడ — సరస్వతీలో





మన దేశంలో ఇదే మొదటి సారి!

విప్లవాత్మక కొత్త గాజు టంబ్లర్ ప్యాకింగులో

రికరి ప్రత్యేక సదుపాయం: ఒక ప్రత్యేక టంబ్లర్ ప్యాక్. చిక్కటి, కమ్మని కాఫీ రుచి అంతా అందులోనే ఇముడినది. ఒక టంబ్లర్ ప్యాక్ ఈ వేళే కొనండి. అందులోని పొడిని రికరి సీసాలో పోసి, గట్టిగా మూత పెట్టండి— చిక్కని, అదునాతనమయిన టంబ్లరు మీ ఉపయోగానికి సిద్ధంగా ఉంటుంది. ఇతరులకన్న ముందు పూర్తి సెట్టును మీరు సమకూర్చుకోండి.

త్వరపడండి! నిల్వలు పరిమితంగా ఉన్నాయి ఒరిస్సా, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే.

రికరి ఇన్‌స్టంట్

ప్రత్యేక రుచిగల ప్రత్యేక కాఫీ

CACH RIC 73/3 TEL TN.AP.OJ

ఇప్పుడు పొదుపు చేయండి ఎక్కువ పొదుపు చేయండి

ప్రపంచ మితవ్యయ దినం అక్టోబర్ 31

డబ్బు ఖర్చు పెట్టడంలో క్రమశిక్షణ ఉండి దుబ్బును నేర్పుతో పొదుపు చేయాలన్నది ప్రపంచ మితవ్యయ దిన సందేశం. పొదుపు మొత్తాల ద్వారా కుటుంబాన్ని, దేశాన్ని సంపన్నంగా ఉంచాలని కోరే 100 కి పైగా దేశాలతో భారత దేశం ఏకీభవిస్తోంది.

బడి పిల్లలు, గృహిణి, రైతు, వేతనం తెచ్చుకునే వారు, స్వయం ఉపాధి కల్పించుకునే వారంతా కలిసి, 4 కోట్ల మందికి పైగా, జాతీయ పొదుపు పథకాల క్రింద క్రమం తప్పకుండా పొదుపు చేస్తున్నారు. పొదుపు మొత్తాలు సమయానికి ఆదుకుంటాయనీ, ఆప్తమిత్రునిలా సహాయపడుతాయనీ వారికి తెలుసు. వారిలో మీరు ఒకరా?

పొదుపు చేసే బృందంలో చేరండి....కుటుంబం సంపన్నంగా ఉండేందుకూ, భారతదేశ ప్రజలు ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకూ, మీ పొదుపు మొత్తాలు ఉపయోగపడేట్టు చూడండి. ఏ పోస్టాఫీసులోనయినా ఈవేళే సేవింగ్స్ ఖాతా ప్రారంభించండి. మీరు ఇంకా ఎక్కువ పొదుపు చేయవలసిన సమయం వచ్చింది.



జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

భారత ప్రభుత్వం

davp 73/374

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-10
Editor : Narla Venkateswara Rao